Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 37 పేజీలు 8 వెల : 5 గురువారం 31 జూలై 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY

వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా!.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

నేడు తీర్పు వెలువరించే అవకాశం





## రాజ్యసభలో విపక్షం వాకౌట్




## పెట్టుబడుల ప్రోత్సాహకానికి రాయితీల్లో తప్పులేదు

టిసిఎస్‌కు భూ కేటాయింపులపై హైకోర్టు




# ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్

అమరావతి: జనరేటివ్ ఏఐ ఆధారిత పరిష్కారాలను కనుగొని సమన్వయం చేయడానికి ఏపీలో మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను ఏర్పాటు-చేయాలని రాష్ట్ర ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ భాగస్వామ్యంతో జనరేటివ్ ఏఐ, హైబ్రిడ్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ ఉత్పత్తులలో నైపుణ్యం కలిగిన ఐటీ- వర్క్‌ఫోర్స్‌ను అభివృద్ధి చేయడానికి ఏపీలోని టాలెంట్ పూల్‌ను ఉపయోగించుకోవాలని కోరారు.అమరావతి క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్‌లో అజూర్ ఓపెన్ ఏఐ సర్వీస్, మైక్రోసాఫ్ట్ కోపైలట్‌ను ఉపయోగించి పరిష్కారాలను అన్వేషించేందుకు మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2026లో హ్యాకథాన్ నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. సింగపూర్ పర్యటనలో ఉన్న లోకేశ్ నేతృత్వంలోని బృందం.. మైక్రోసాఫ్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మార్కస్ లోహ్, సెలా



హెడ్ జాస్మిన్ బేగం, సీటీ-వో మార్క్ సౌజాలతో లోకేశ్ భేటీ- అయ్యారు. భారత్‌లో అతిపెద్ద నైపుణ్యం కలిగిన ఐటీ- నిపుణుల సమూహాల్లో ఏపీ ఒకటని చెప్పారు. అమెరికాలో భారతీయ ఐటీ-శ్రామికశక్తిలో 25 శాతం కంటే ఎక్కువ మంది తెలుగువారే ఉన్నారన్నారు. అనంతరం లోకేశ్ బృందం ఇన్ఫినియన్ సెమీ కండక్టర్స్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను సందర్శించింది. ఆ సంస్థ ప్రెసిడెంట్ ఎండీ సీఎస్ చువాతో సమావేశమైంది.

ఏపీలో ఈఎంసీలు, పారిశ్రామిక పార్కుల్లో సెమీకండక్టర్ల తయారీకి అనుబంధంగా ప్యాకేజింగ్, -టె-స్టింగ్ యూనిట్‌ను ఏర్పాటు-చేయాలని మంత్రి లోకేశ్ కోరారు. ఈవీ తయారీ యూనిట్లకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు.



# నిస్సార్ శాటిలైట్ ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట: ఇస్రో, నాసాల ఉమ్మడి ఉపగ్రహమైన ' నిస్సార్ ' శాటిలైట్ నింగిలోకి దూసుకువెళ్లింది. బుధవారం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుండి జిఎస్ఎల్‌వి -ఎఫ్ 16 వాహక నౌక ఈ శాటిలైట్‌ను నింగిలోకి తీసుకువెళ్లింది. మరో 18నిమిషాల తర్వాత సూర్య అనువర్తిత కక్ష్యలోకి ప్రవేశించనుంది. భూమి కదలికలను నిశితంగా పరిశీలించేందుకు సుమారు రూ.11,200కోట్ల వ్యయంతో ఇస్రో, నాసా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో, నాసా కలిసి ప్రయోగించిన నైసార్ ఉపగ్రహాన్ని జీఎస్ఎల్‌వీ-ఎఫ్16 వాహక నౌక నింగిలోకి మోసుకెళ్లింది. ఇప్పటివరకు ప్రపంచ దేశాలు ప్రయోగించిన వాటిలో ఇదే అత్యంత ఖరీదైన ఉపగ్రహంగా నిలవనుంది. ఈ వాహక నౌకను తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి విజయవంతంగా ప్రయోగించారు. నాసా, ఇస్రో కలిసి రూపొందించిన సింథటిక్ ఎపెర్చర్ రాడార్ ఉపగ్రహం నాసా 1.16 బిలియన్ డాలర్లు సమకూర్చింది. అలాగే భారత్ 90 మిలియన్ డాలర్లు కేటాయించింది.




# వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
- అపార వనరులు
- పెట్టుబడులతో రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కండి
- సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు

ముగిసిన చంద్రబాబుసింగపూర్పర్యటన
నాలుగు రోజుల పాటుపెట్టుబడులే లక్ష్యంగా చర్చలు పలు సంస్థల ప్రతినిధుల సమక్షంలో ఒప్పందాలు పర్యటన ముగించుకుని బయలుదేరిన బాబు బృందం




## అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు

- జగన్ ఫోటో ఉన్న వారందరికీ తాఖీదులు
- లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు
- వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు
- బ్రిటిషర్లకు..మీకు తేడా లేదు...వారికి పట్టిన గతే మీకూ పడుతుంది
- వైకాపా నేత మాజీమంత్రి పేర్నినాని ఘాటు విమర్శలు



# నిండుకుండలా నాగార్జునసాగర్

## 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

నాగార్జునసాగర్:నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం కూడా మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్‌లోకి ఇన్ ఫ్లో 1,68,988 క్యూసెక్కులు, ఔట్ ఎ÷-లో 3,13,016 క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా.. ప్రస్తుతం 586.5 అడుగులు ఉంది. నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 302.91 టీఎంసీల నీరు నిల్వ ఉంది. దీంతో సాగర్‌కు పర్యాటకుల రాక పెరుగుతోంది. ఇప్పటికే మంత్రులు ఉత్తమ్ తదితరులు పూజలు నిర్వహించి సాగర్ గేట్లు ఎత్తారు.




## బెట్టింగ్ యాప్‌ల కేసు

ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్




రష్యా సునామీతో ప్రపంచ దేశాల

## అప్రమత్తం

- జపాన్ తీరంతో పాటు, అమెరికాలోనూ ప్రభావం
- ప్రజలను అప్రమత్తం చేసిన ఆయాన దేశాలు
- సముద్ర తీరంలో ఎగిసి పడుతున్న రాకాసి అలలు
- చైనాలోనూ వాతావరణ బీభత్సం..భారీగా వర్షాలు

## రాజ్యసభలో విపక్షం వాకౌట్

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌పై జరుగుతున్న చర్చల్లో హోంమంత్రి సమాధానం ఇవ్వడాన్ని విపక్షాలు తప్పు పట్టాయి. అయితే ప్రధానమంత్రి పార్లమెంటుకు హాజరై కూడా రాజ్యసభకు ముఖం చాటేశారంటూ విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ప్రధాని సభకు హాజరై మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. నిరసనగా తిరిగి అమిత్‌షా ప్రసంగం కొనసాగించడానికి ముందు మల్లికార్జున్ ఖర్గే నేతృత్వంలో పలువురు విపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు.

## పెట్టుబడుల ప్రోత్సాహకానికి రాయితీల్లో తప్పులేదు

అమరావతి:పెట్టుబడులు రాబట్టేందుకు సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇవ్వడంలో తప్పులేదని, దానిలో తప్పేంటని ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. కంపెనీల రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని సూచించింది. విశాఖలో టీసీఎస్‌కు భూ కేటాయింపును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టింది. రాష్ట్రాభివృద్ధి ప్రారంభ దశలో ఉందని, ఈ సమయంలో పెట్టుబడుల ఆకర్శకు తసీఉకునే చర్యలను అడ్డుకోలేమని తెలిపింది. టీసీఎస్‌ను ఆకర్షించేందుకు నామమాత్రపు ధరతో ప్రభుత్వం భూమిని కేటాయించి ఉండొచ్చు. ఎంత రేటుతో కేటాయిస్తున్నారనేది కాదు.. ఆ సంస్థ రాకతో రాష్ట్రానికి ఎంత ప్రయోజనం కలుగుతుందో చూడాలని తెలిపింది. టీ-సీఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడితో 12వేల ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతోంది. ఐటీ- వృద్ధితో హైదరాబాద్, బెంగళూరు ఎలా ఉన్నాయో చూస్తున్నాం కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. లీజు పద్ధతిలోనే టీసీఎస్‌కు 21.16 ఎకరాలను భూమిని కేటాయిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. భూమిని విక్రయిస్తున్నామన్న పిటిషనర్ వాదనలో వాస్తవం లేదన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. భూ కేటాయింపులు తుది ఉత్తర్వులకు లోబడి ఉంటాయని.. ఈ దశలో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది.

## పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత

**నేడు తీర్పు వెలువరించే అవకాశం**

న్యూఢిల్లీ: తెలంగాణ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల అనర్హతవేటు పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు తీర్పును వెలువరించనున్నది. స్పీకర్‌కు కోర్టులు సూచనలు చేసే అంశంపై సర్వోన్నత న్యాయస్థానం తుది తీర్పును వెలువరించనున్నది. స్పీకర్ నిర్ణయం తీసుకునేలా కోర్టులు జోక్యం చేసుకోవచ్చా? అనే అంశంపై ఇప్పటికే వాదనలు విన్నది. ఈ అంశంపై ఇప్పటికే సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. దాంతో తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఈ కేసులో గురువారం ఉదయం సీజేఐ ధర్మాసనం తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. ఆయా ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఆయా పిటిషన్లపై సుప్రీంకోర్టు పలుసార్లు విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హతపై తాజాగా తీర్పును వెలువరించనున్నది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల భవితవ్యం గురువారం తేలనున్నది. దాంతో రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

**ఇడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్**

హైదరాబాద్: బెట్టింగ్ యాప్‌ల కేసులో ఈడీ విచారణకు సినీనటుడు ప్రకాష్‌రాజ్ హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మనీ లాండరింగ్ జరిగినట్టు- ఈడీ అనుమానిస్తోంది. నిందితులుగా ఉన్న పలువురు సినీ ప్రముఖులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో బుధవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు ప్రకాశ్ రాజ్ వచ్చారు. రానా జులై 23న విచారణకు రావాలని గతంలో ఈడీ నోటీసు ఇవ్వగా... ఆయన గడువు కోరారు. దీంతో ఆగస్టు 11న హాజరు కావాలని ఈడీ సూచించింది. ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మి విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై గతంలో నమోదైన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట, మియాపూర్, సూర్యాపేట, విశాఖలో నమోదైన కేసుల ఆధారంగా విచారణ కొనసాగిస్తోంది. మొత్తం 29 మంది సినీనటు-లు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసిన సంగతి తెలిసిందే. వీరంతా పలు బెట్టింగ్ యాప్‌లకు ప్రమోషన్లు చేయడం వివాదాస్పదమైంది. ఇప్పటికే తెలంగాణ పోలీసుల నుంచి ప్రాథమిక దర్యాప్తు వివరాలను ఈడీ సేకరించింది. వీరి ప్రమోషన్ల ప్రభావంతో పలువురు యువకులు బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి మోసపోవడంతోపాటు- కొందరు ఆత్మహత్యకు పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు రూ.వేల కోట్ల డబ్బు కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఆయా ఘటనల నేపథ్యంలో సినీప్రముఖులు, యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఐదు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఆయా కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ఆరంభించింది. ప్రమోషన్లు చేసినందుకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులు హవాలా మార్గంలో పలువురికి డబ్బు పంపించారనే కోణంలో ఆరా తీస్తోంది.

## గొర్రెల పంపిణీ కుంభకోణం కేసు

**హైదరాబాద్‌లో పలుచోట్ల ఇడి దాడులు**

హైదరాబాద్: గొర్రెల పంపిణీ కుంభకోణం కేసులో హైదరాబాద్‌లోని ఆరుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. పశుసంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామచందర్ నాయక్, ప్రధాన నిందితుడు మొయినుద్దీన్, పలువురి ఇళ్లలో అధికారులు తనిఖీలు చేశారు. తొలుత ఈ కుంభకోణంపై ఏసీబీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. గొర్రెల పంపిణీతో రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. 2015లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వేల మంది లబ్ధిదారులకు సుమారు రూ.4వేల కోట్ల విలువైన గొర్రెలను పంపిణీ చేసినట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఈ పథకంలో మొదటి నుంచి అధికారులు, దళారులు కుమ్మక్కయి నిధులు స్వాహా చేసినట్లు- ఏసీబీ దర్యాప్తులో వెల్లడైంది. కొంత మంది విక్రేతలకు డబ్బులు చెల్లించినట్లు- రికార్డుల్లో చూపించి, ఆ నిధుల్ని ఈ ముఠా స్వాహా చేసింది. ఈ నిధుల్ని బినామీ ఖాతాల్లోకి మళ్లించి అంతా కలిసి వాటాలు పంచుకున్నట్లు వెల్లడైంది. ఈ కుంభకోణంలో కొందరు పెద్దల పాత్ర కూడా ఉన్నట్లు- ఏసీబీ, ఈడీ అనుమానిస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌లో 10 చోట్ల ఈడీ దాడులు కొనసాగుతుండటం హాట్ టాపిక్‌గా మారింది.

# వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అపార వనరులున్నాయని...వ్యాపార అభివృద్ధికి పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని, పెట్టుబడులతో వచ్చి రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని వివిధ దిగ్గజ సంస్థల ప్రతినిధులను కోరారు. సింగపూర్ పర్యటన చివరి రోజున పలు కంపెనీలకు చెందిన ప్రముఖులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో ఏయే ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను ఆయా సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. వివిధ రంగాల్లో భారీ ఎత్తున పెట్టు-బడులు పెట్టి...కీలక కంపెనీలుగా ఉన్న కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా), మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్, సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్, టెమసెక్ హోల్డింగ్స్ వంటి సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా భేటీ- అయ్యారు. రియలెస్టేట్ ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ పార్కులు, డేటా సెంటర్లు, గ్రీన్ బిల్డింగ్స్, డిజిటల్ టౌన్ షిప్స్ వంటి అంశాలపై కెపిటాల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) ప్రతినిధులు సంజీవ్ దాస్ గుప్తా, గౌరీశంకర్ నాగభూషణంలతో సీఎం చర్చించారు. అమరావతి, విశాఖ, తిరుపతి వంటి నగరాల్లో ఐటీ- పార్కులు, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో కూడిన వర్క్ స్టేషన్ల ఏర్పాటు-కు అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వారికి వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్ పోర్టుల ద్వారా అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నామనే అంశాన్ని సీఎం చర్చించారు. హైదరాబాద్-బెంగళూరు-అమరావతి-చెన్నైల మధ్య ఎయిర్ పోర్టు ఎకనమిక్ కారిడార్ గురించి సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఉన్న మొత్తం ఐటీ- పార్కుల్లో 30-35 శాతం ఐటీ-పార్కుల్లో తాము పెట్టుబడులు పెట్టామని ఆ సంస్థ ప్రతినిధులు చంద్రబాబు దృష్టికి తెచ్చారు. రియల్ ఎస్టేట్ సహా పారిశ్రామిక రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు కెపిటాల్యాండ్ ఇండియా ప్రతినిధులు ఆసక్తి కనబరిచారు. మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సంస్థతో జరిగిన సమావేశంలో వైల్డ్ లైఫ్ పార్కులు, ఎకో టూరిజం, బయో డైవర్సిటీ-కాంప్లెక్సులు, వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియెన్స్ జోన్ల ఏర్పాటు- వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. వైజాగ్, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఎకో టూరిజం రంగంలో భాగస్వామ్యంతో వెళ్తే మంచి చక్కటి అభివృద్ధి సాధించవచ్చని ఆ గ్రూప్ సీఈఓ మైక్ బార్క్‌లేకు సీఎం సూచించారు. సింగపూర్ గార్డెన్ సిటీ-, జూ పార్క్ మోడళ్లను ఏపీలో అమలు చేసే అంశంపై సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. వైజాగ్‌లో డాల్ఫిన్ సిటీ-, అమరావతిలో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు- చేసేందుకు ప్రణాళికలతో వెళు_న్నామని.. వాటిల్లో మందాయ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని కోరారు. ఈ మేరకు ఆయా రంగాల్లో ఏపీలో పెట్టు-బడులు పెట్టేందుకు బార్క్ లే సుముఖత వ్యక్తం చేశారు. ఇక పరిశ్రమలు, మౌలిక వసతులు, గ్రీన్ ఎనర్జీ, నగరాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టు-బడులపై జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయ్ బ్యాంకింగ్ కార్పోరేషన్--ఃఇఈ మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు. లేపాక్షి, ఓర్వకల్లు ప్రాంతాల్లో ఏర్పాటు-చేయబోతున్న డ్రోన్ సిటీ-, డిఫెన్స్, సివిల్ ఎరో స్పేస్ కారిడార్ వంటి ప్రాజెక్టుల గురించి రాజీవ్ కన్నన్‌కు సీఎం వివరించారు. ఓర్వకల్లు, లేపాక్షిల్లోని ప్రాజెక్టులకు అవసరమైన మేరకు ఫైనాన్సింగ్ చేసే అంశంపై కన్నన్‌తో కీలక చర్చ జరిగింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, పారిశ్రామి కారిడార్ల ప్రణాళికలకూ సహకారం అందించాలని సీఎం కోరారు. ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ లెండింగ్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని రాజీవ్ కన్నన్ చెప్పారు. పెట్టుబడుల రంగంలో దిగ్గజ కంపెనీగా ఉన్న -టె-మాసెక్ హెల్డింగ్స్ సంస్థకు చెందిన పోర్ట్ ఫోలియో దెవలప్మెంట్, కార్పోరేట్ స్ట్రాటజీ విభాగం జాయింట్ హెడ్ దినేష్ ఖన్నాతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు. ముఖ్యంగా ఎంఎస్ఎంఈల అభివృద్ధికి ఆ సంస్థ నుంచి సహకారం కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు భాగస్వాములుగా ఉండేందుకు టెమాసెక్ హెల్డింగ్స్ ఆసక్తి కనబరిచింది. అలాగే ఏపీఐఐసీతో కలిసి పనిచేస్తే అభివృద్ధికి మరింత ఉపయుక్తంగా ఉంటుందని సీఎం సూచించారు. దీంతోపాటు- వివిధ రంగాల్లో జాయింట్ వెంచర్ ప్రాజెక్టులు చేపట్టే అంశంపైనా చంద్రబాబు-దినేష్ ఖన్నా మధ్య జరిగిన చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది. గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్, వైద్యారోగ్యం, టెక్నాలజీ, సుస్థిర మౌలిక వసతుల కల్పన వంటి రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను దినేష్ ఖన్నాకు సీఎం వివరించారు. ఈ మేరకు వివిధ రంగాల్లో ఎంఓయూలు కుదుర్చుకునే అంశాన్ని పరిశీలిస్తామని ఖన్నా చెప్పారు. ఈ వరుస సమావేశాల్లో మంత్రులు నారాయణ, టీ-జీ భరత్, ఏపీ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి తలుపులు తట్టి నోటీసులు

అమరావతి: అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతల ఇంటి తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. మీకు ఏం పోయేకాలం వచ్చిందని, అర్ధరాత్రి నిద్రలేపి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీసులు ఇచ్చారని, ఇంట్లో వైఎస్ జగన్ ఫోటో ఉంటే చాలు నోటీసులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. బ్రిటీష్ వాళ్లకు, చంద్రబాబు నాయుడుకు తేడా ఉందా? అని.. మహాత్మా గాంధీని కూడా రోడ్డు మీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా? అని అడిగారు. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది అని పేర్ని నాని అన్నారు. లిక్కర్ కేసులో సిట్ కట్టు కథలకు అడ్డే లేదు. మీరు ఎన్ని కట్టు-కథలు చెప్పినా జంకేది లేదు. వైఎస్ జగన్ పర్యటనల మీద విషం చిమ్ముతున్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎలా అయినా తిరగొచ్చు. ఆఖరికి చంద్రబాబు సతీమణి కూడా ఎన్ని కార్లయినా తీసుకుని వెళ్ళొచ్చు. పవన్ కళ్యాణ్ రైతుల ఆత్మహత్యల పేరిట పెద్ద మీటింగులు పెట్టారు. మేము అనుమతులు ఇవ్వకపోతే మీరు పర్యటనలు చేసేవారా?. ఊరేగింపులు ఎందుకు చేస్తున్నారు అని జగన్ అడిగారా?. లోకేష్ మూడు కార్లలోనే వెళ్లారా. చంద్రబాబు లెక్కపెట్టి వాహనాలు పెట్టుకున్నారు. మీరు ఇప్పుడు భయంలో ఉన్నారు. ప్రజల్లో మీపై వ్యతిరేకత పెరిగింది. జగన్ రాగానే ధైర్యం వస్తుంది.. ఆయన కోసం చుస్తున్నారు. జైలు దగ్గర 10 కంటే ఎక్కువ వస్తే కేసు పెడతాం అని నోటీసు ఇచ్చారు. అర్ధరాత్రి వైసీపీ మహిళా నేతలకు పోలీసులు తలుపు తీసి నోటీసులు తీసుకుని వెళ్లమని చెబుతారు. మీకు ఏం పోయే కాలం వచ్చింది.. నిద్రలేపి నోటీ-సులు ఇస్తారా?. నెల్లూరులో ఉన్న 40 శాతం ఓటర్లకు నోటీ-సులు ఇచ్చారు. ఇంట్లో జగన్ ఫోటో ఉంటే చాలు నోటీ-సులు ఇస్తున్నారు. బ్రిటీ-ష్ వాళ్లకు, చంద్రబాబుకు తేడా ఉందా. మహాత్మా గాంధీని కూడా రోడ్డుమీదకు రాకుండా చేస్తే ఎవరైనా ఆగారా. ఆనాటి బ్రిటిష్ పాలకులకు ఏ కర్మ పట్టిందో.. మీకు కూడా అదే కర్మ పడుతుంది' అని పేర్ని నాని అన్నారు. వైఎస్ జగన్ మీద జనాలకు ఉన్న ప్రేమను అణగదొక్కటం మీ వల్ల కాదు. తురకా కిషోర్ వడ్డెర కులానికి చెందిన యువనేత. ఇప్పుడిప్పుడే రాజకీయం ఎదుగుతూ మున్సిపల్ చైర్మన్ అయ్యారు. విజయవాడ నుంచి ఇద్దరు ఆకు రౌడీలు మాచర్ల వెళ్లి తొడగొడితే కొన్ని పరిణామాలు జరుగుతాయి. ఎన్నాళ్లు ఆయనను జైల్లో పెట్టగలరు. మీ ప్రభుత్వం కూలేదాకా పెట్టగలరు. ఇప్పటికి ఏడాది అయ్యింది.. ఇంకొక నాలుగేళ్లు పెట్టు-కోండి. ఐదేళ్లు ఒక్క మనిషిని జైల్లో మగ్గపెడితే ఆ తర్వాత విచారణ జరగదా. పాపం పండితే అన్నీ జరుగుతాయి. మీరు ఎన్ని వేధింపులు చేసినా ఎన్నికల్లో మీ కూటమి ప్రభుత్వం కుప్పకూలటం ఖాయం. కిషోర్



కుటు-ంబంతో పాటు- ప్రతీ వైసీపీ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది. చేసిన పాపం వాళ్ళు మూట కట్టుకుంటారు. మళ్ళీ చెవిరెడ్డి, బాలాజీ గోవిందప్పను తీసుకువచ్చారు. జగన్ రెడ్డికి షేర్ ఉంది.. తీసుకువచ్చాం అంటారు. జగన్ వ్యాపారాలు చేసుకోకూడదా?. ఇప్పుడు మళ్ళీ వరుణ్ అంటున్నారు. ఒంగోలు టోల్ గేట్ దగ్గర పట్టు-కున్న డబ్బులు కూడా జగన్ గారివే అనేలా ఉన్నారు. వంద రోజులు అయ్యింది.. వీళ్లు వయసై పోయినవాళ్ళు. బెయిల్ వస్తుందని కొత్త కథ అల్లుతున్నారు. కాసేపు ఒకరకంగా.. ఇంకా కాసేపటికి మరోలా మాట్లాడుతున్నారు. అందరికీ బెయిల్ వాదనలు జరుగుతున్నాయని కేసును లైన్లోకి తెస్తున్నారు. లక్ష కోట్ల నుంచి మూడు వేల కోట్లు- అన్నారు. చివరికి లక్ష కోట్ల నుంచి 11 కోట్లకు తెచ్చారు. డబ్బాలు 12 అంటే.. కోట్లు- 11 అంట.. మిగతా కోటి ఎవరు నొక్కేసినట్లు-. అసలు ఫైనల్ ఛార్జ్ షీట్ వేస్తారో లేదో కూడా తెలియదు. అసలు ఆ డబ్బులు ఎవరివి. అంత లిక్కర్ కింగ్ ఇన్నాళ్లు 11 కోట్లు- వాళ్ళ దగ్గర పెడతారా' అని మాజీ మంత్రి ప్రశ్నించారు. వైఎస్ జగన్ మీలా నేరం చేసి ఉంటే వీళ్లను ఇండియాలో ఉంచుతారా.

మీరు శ్రీనివాస్ ను అమెరికా పంపినట్లు- పంపరా.. రెండు వేల కోట్ల రూపాయల లెక్కలు చూపని డబ్బు చంద్రబాబు పీఏ దగ్గర దొరికిందని ఇన్కంటాక్స్ అధికారులు నోటీ-సులు ఇచ్చారు.

మళ్ళీ చంద్రబాబు పీఏ విదేశాలకు వెళ్లిపోయారు. చంద్రబాబు సీఎం కాగానే వచ్చి ఉద్యోగం చేరాడు. మీకు మూటలు మోసాడు కాబట్టి వెంటనే ఉద్యోగం ఇచ్చారు. మేము లిక్కర్ పాపం చేసి ఉంటే వీళ్ళందరూ ఎప్పుడో దేశం దాటి ఉండేవారు. మేము కూడా పంపేవాళ్ళం కదా. మేం ఏదైనా ఫేస్ చేస్తామని ఉన్నాం. జగన్ కు బాధ్యత లేదు కాబట్టి బెంగుళూరు వెళ్ళి వస్తున్నారు. మీకు అన్నీ బాధ్యతలు ఉన్నాయి, మీరు ఎందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. జగన్ రెడీగానే తాడేపల్లిలో ఉంటాను అని చెప్పారు కదా?' అనిపేర్ని నాని పేర్కొన్నారు.

## ఎపి లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు

**సిట్ దాడుల్లో హైదరాబాద్ శివారులో భారీగా డబ్బు పట్టివేత**

**12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదు సీజ్**

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో కీలక మలుపు చోటుచేసుకుంది. మద్యంకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. నిందితుల నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు చేపట్టిన సిట్ అధికారులు భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రాజ్ కెసిరెడ్డి సూచన మేరకు 12 బాక్సుల్లో భద్ర పరిచిన రూ.11 కోట్ల నగదును అధికారులు సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలోని సులోచన ఫార్మ్ గెస్ట్ హౌస్‌లో అక్రమ మద్యం నగదు డంప్‌ను గుర్తించారు. లిక్కర్‌స్కామ్‌లో ఏ-40 వరుణ్ పురుషోత్తం నోట సంచలన నిజాలు వెల్లడయ్యాయి. అతని వాంగ్మూలం ఆధారంగా తనిఖీలు చేపట్టిన అధికారులకు భారీగా నగదు పట్టు-బడింది. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ పాత్రపైనా సిట్ బృందం విచారణ చేపట్టింది. రాజ్ కెసిరెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదు ఉన్న 12 అట్ట పె-÷-టటె-లను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్టు- సిట్ అధికారులు గుర్తించారు. నిన్న దుబాయ్ నుంచి వచ్చిన వరుణ్ పురుషోత్తమ్‌ను శంషాబాద్ విమానాశ్రయంలో సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఏపీ మద్యం స్కామ్‌లో రాజ్ కెసిరెడ్డి వసూళ్ల బృందంలో వరుణ్ కీలక వ్యక్తి. అతడి నుంచి సిట్ అధికారులు కీలక సమాచారం రాబట్టారు. వరుణ్‌పై విజయవాడ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ చేసింది. వరుణ్ పురుషోత్తం నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్‌కి చెందిన భారీ నగదు నిల్వల విషయం వెలుగులోకి వచ్చింది. మరి కొన్ని చోట్ల సిట్ సోదాలు నిర్వహించే అవకాశముంది. వైకాపా ప్రభుత్వంలో ముఖ్య నేతల పాత్రపై కూడా సిట్‌కు కీలక సమాచారం లభ్యమైనట్టు- తెలుస్తోంది. పూర్తి ఆధారాలతో త్వరలో కొందరు పెద్దతలకాయల పాత్ర కూడా బయటపడే అవకాశముందని సమాచారం. హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు చేసి భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ స్కాంలోవరుణ్ ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారుజామున హైదరాబాద్‌లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ కేసులో ఎ1గా ఉన్న కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వరుణ్, ఎ12 చాణక్య రూ. 11 కోట్లని 12 అట్టపెట్టల్లో దాచినట్లు- అంగీకరించారు. 2024 జూన్‌లో ఈ మొత్తం దాచినట్లుగా అధికారులు గుర్తించారు. శంషాబాద్ మండలంలోని కాచారం గ్రామంలో ఉన్న సులోచన ఫార్మ్ హౌస్‌లో సిట్ అధికారులు తనిఖీలు చేసి భారీగా అక్రమ మద్యం డంపును స్వాధీనం చేసుకున్నారు. ఈ గెస్ట్‌హౌస్ సులోచన ఫార్మ్స్, ప్రొఫెసర్ తగల బాల్‌రెడ్డి, పేరు మీద ఉన్నట్లు- సిట్ అధికారులు గుర్తించారు. లిక్కర్ స్కాంలో సిట్ అధికారులు దూకుడు పెంచి హైదరాబాద్ నగరంలో భారీగా సోదాలు నిర్వహిస్తున్నారు. నగదు సీజ్ చేసి వరుణ్, చాణక్యలని అదుపులోకి తీసుకుని సిట్ అధికారులు విచారణ చేపడుతున్నారు. ఈ విచారణలో పలు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

## రష్యా సునామీతో ప్రపంచ దేశాల అప్రమత్తం



మాస్కో: రష్యాలోని కామ్చాట్కా ద్వీపకల్పంలో బుధవారం 8.8 తీవ్రతతో భారీ భూకంపం సంభవించడంతో దీని ప్రభావంతో రష్యా, జపాన్ తీర ప్రాంతాలను సునామీ తాకింది. పలుచోట్ల రాకాసి అలలు ఎగసిపడుతున్నాయి. వీటితో పాటు- ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు, దీవులకు సునామీ ముప్పు పొంచి ఉంది. అమెరికాలోని ద్వీప రాష్ట్రం హవాయి మొత్తానికి సునామీ హెచ్చరిక జారీ అయింది. అలలు ఆరు అడుగుల ఎత్తు వరకు ఎగసిపడుతున్నాయి. రాష్ట్రం మొత్తం సునామీ సైరన్లు వినిపించాయి. దాంతో పర్యాటకులు, స్థానికులు తమ స్వస్థలాలను వీడి ఎత్తైన ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఒక్కసారిగా రాష్ట్ర ప్రజలంతా తరలుతుండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లన్నీ కారులతో బారులు తీరాయి. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక అలస్కాలోని కొన్ని ప్రాంతాలను అమెరికా వాతావరణ విభాగం అప్రమత్తం చేసింది. అమెరికా వాతావరణ విభాగం కీలక హెచ్చరిక జారీ చేసింది. సునామీ తీవ్రతను తేలిగ్గా తీసుకోవద్దని, ఫొటోల కోసం తీరానికి వెళ్లొద్దని చెప్పింది. ఒక్క అలతో సునామీ రాదని, అలలు పెద్దసంఖ్యలో వస్తాయని, సముద్రం నుంచి తీరానికి వచ్చే నీటి పరిమాణం భారీగా ఉంటుందని వెల్లడించింది. ఇదిలాఉంటే.. జపాన్ తీర ప్రాంతంలోని 9 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది. చైనాకు ఈ ప్రకృతి విపత్తు ముప్పు పొంచి ఉంది. సునామీనే కాకుండా సైక్లోన్ ప్రమాదమూ ఉంది. దాంతో షాంఘైలోని 28 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విమానాలు, బోట్ సర్వీసులను నిలిపివేశారు. ప్రస్తుతం తూర్పు చైనాలో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురుస్తున్నాయి. రష్యాలో తూర్పు ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున వచ్చిన భారీ భూకంపం కారణంగా దాంతోపాటు- చుట్టు-పక్కల దేశాలపై సునామీ అలలు విరుచుకు పడ్డాయి. అలలు తాకిన దీవుల్లో రష్యా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. ఈ సునామీ వల్ల ఆయా ప్రాంతాల్లో వరదలు సంభవించాయి. పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి.

# నోట్ల కట్టల కేసులో జస్టిస్ వర్మపై సుప్రీం ఆగ్రహం

**తప్పు లేకుంటే ముందే ఎందుకు స్పందించలేదని ప్రశ్న**

న్యూఢిల్లీ: నోట్ల కట్టల వ్యవహారం కేసు జస్టిస్ యశ్వంత్ వర్మను వెంటాడుతోంది. ఇక త్రిసభ్య విచారణ కమిటీ- ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై బుధవారం సుప్రీంకోర్టు ధర్మాసనం విచారించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ- తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.వర్మ తరఫున ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ వాదించారు. న్యాయమూర్తిని తొలగించాలని అంతర్గత విచారణ ప్యానెల్ చేసిన సిఫార్సు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. మీ ప్రవర్తన నమ్మశక్యంగా లేదని.. రాజ్యంగ విరుద్ధమని భావిస్తే విచారణకు ఎందుకు హాజరయ్యారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై ముందే సవాల్ చేయాల్సింది కదా? అని అసహనం వ్యక్తం చేసింది. న్యాయపరమైన తప్పులు జరిగినప్పుడు చర్య తీసుకునే హక్కు చీఫ్ జస్టిస్‌కు ఉంటుందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు.

అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ.15 కోట్ల వరకు నగదు ఉంటు-ందని సమాచారం.

భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది.

# ఎమ్మార్పీఎస్ తోనే మాదిగలకు అస్తిత్వం

## MRPS,MSP గోనెగండ్ల మండల కమిటీలు ఎన్నిక

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి గోనెగండ్ల జులై 30 బుధవారం**







పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావంతోనే తెలుగు రాష్ట్రాలలో మాదిగలకు అస్తిత్వం ఆస్తిగా దక్కిందని మహాజన సోషలిస్టు పార్టీ (MSP) కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్.సుభాష్ చంద్ర మాదిగ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మహాజన సోషలిస్టు పార్టీ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు, గోనెగండ్ల మండలం ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ పూర్తిస్థాయి మండల కమిటీలను ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహాదేవ్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మాదిగల ఆత్మగౌరవాన్ని సమాజానికి చాటి చెప్పిన ఘనత ఎమ్మార్పీఎస్ కే దక్కిందన్నారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఆరంభమైన "దండోరా" ఉద్యమం క్రమేనా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడి సమాజ మద్దతు పొందిన సంఘముగా దేశంలోనే గుర్తింపు వచ్చిందన్నారు. కృష్ణ మాదిగ నేతృత్వంలో చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్ల ఉద్యమం మొదలుకొని, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు, ఒంటరి మహిళలకు సామాజిక పింఛన్లు పెంపు కోసం ఉద్యమించడమే కాకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేసిన సమయంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ఎమ్మార్పీఎస్ కీలకపాత్ర పోషించిందని ఎమ్మార్పీఎస్ ద్వారానే మాదిగలకు రాజకీయ గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తెలుగు రాష్ట్రాలలో నేడు అమలవుతుందని సంతోషం వ్యక్తం చేశారు. కృష్ణ మాదిగ కు మాదిగలు జీవితాంతం రుణపడి ఉంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ... మహాజన సోషలిస్టు పార్టీ కర్నూలు జిల్లా సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి కోడుమూరు సుమాల ఆంధ్రయ్య మాదిగ, కో - ఇంచార్జి కప్పట్రాళ్ల లక్ష్మన్న మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి జి.ఆనంద్ చైతన్య మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సోమన్న, వెంకన్న,ఎమ్మార్పీఎస్, యం.యస్.పి. మండల కమిటీ లు ఎన్నిక బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల నందు జరిగిన ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ మండల స్థాయి సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి గోనెగండ్ల మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా చిన్న మర్రి వీడు బజారి మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అగ్రహారం మౌలాలి మాదిగ, ఉపాధ్యక్షులుగా గోనెగండ్ల తాయన్న మాదిగ, ప్రధాన కార్యదర్శిగా చిన్న నేలటూరు సురేష్ మాదిగ, కార్యదర్శులుగా లింగం దిన్నె మద్దిలేటి మాదిగ, పెద్ద యేసు

మాదిగ, కోశాధికారిగా గాజులదిన్నె హరిబాబు మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
లిమహాజన సోషలిస్టు పార్టీ మండల కమిటీ
మహాజన సోషలిస్టు పార్టీ గోనెగండ్ల మండల కమిటీ అధ్యక్షులుగా వేముగోడు భాస్కర్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బైలుప్పల హనుమంతు మాదిగ, ఉపాధ్యక్షులుగా ఐరన్ బండ చంద్ర మాదిగ,విజయ్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా చిన్న మర్రివీడు చిన్న గంగన్న మాదిగ, పెద్ద నేలటూరు

మేకలన్న మాదిగ, కార్యదర్శులుగా ఎనకండ్ల ప్రభాకర్ మాదిగ, చిన్న మర్రి వీడు రాజశేఖర్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఒంటెడిదిన్నె భాస్కర్ మాదిగ, కోశాధికారిగా కులుమాల పెద్దయ్య మాదిగ లతోపాటు పూర్తి కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలం

# ప్రజల భవిష్యత్తుతో ఆడుకున్న చంద్రబాబు పాలనను ఎండగట్టాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**







. ఎమ్మిగనూరు జులై 30 బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప, 24వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రామాంజినమ్మ,ఇంచార్జ్ రుద్రాక్షల బజారి,25వ వార్డు ఇంచార్జ్ శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి.ఎమ్మిగనూరులో "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" ప్రచారానికి ప్రజా విశేష స్పందన.
ఎమ్మిగనూరు, జూలై 30: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మేరకు పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీ కామర్తి నాగేశప్ప గారి అధ్యక్షతన , 24వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రామాంజినమ్మ, ఇంచార్జ్ రుద్రాక్షల బజారి, 25వ వార్డు ఇంచార్జ్ శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి గార్ల నేతృత్వంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బుధవారం 24వ, 25వ వార్డుల్లో ఈ ప్రచార కార్యక్రమం జరగడం ద్వారా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని ప్రత్యక్షంగా చూడగలిగాం.తెలుగు దేశం పార్టీ నేత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కదాన్ని కూడా అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు.
బిఎన్నికల హామీల తీరును ఎండగ ట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న "బాబు ష్యూరిటీ %-% మోసం గ్యారెంటీ" ప్రచారం కింద ఎమ్మిగనూరులో నిర్వహించిన కార్యక్రమానికి ప్రజలు విపరీతంగా స్పందించారు. చంద్రబాబు గారు చేసిన హామీలన్నీ కేవలం ఓట్లు పొందేందుకే అన్నారు, అమలు చేయాలనే యత్నం కూడా చేయలేదని తెలిపారు. ఇంటికో ఉద్యోగం, 50 ఏళ్లకే పింఛన్, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు ఆర్థిక సాయం, ఉచిత బస్సు పాస్, అన్నదాత సుఖీభవ, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ వంటి హామీలు అన్ని గాలిలో కలిసిపోయాయని, ప్రజలను మోసం చేసిన వ్యక్తిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని వ్యాఖ్యానించారు.ప్రజల నమ్మకాన్ని డబ్బుతో కొనాలని ప్రయత్నించిన చంద్రబాబు, నిన్నటి హామీలను మర్చిపోయి నేడు మళ్లీ ఆర్థిక ప్రయోజనాల మాటలు చెబుతుండడం ప్రజలను మోసం చేయడమేనని నాయకులు ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు చేసిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు కొత్త హామీలు చెప్పడమేనా బాధ్యతాయుతమైన పాలన అని నిలదీశారు.వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నాడు-నేడు, అమ్మఒడి, రైతు భరోసా, వసతి దీవెన, జగనన్న విదేశీ విద్యా సహాయం, ఆరోగ్యశ్రీ వంటి అనేక సంక్షేమ పథకాలు పటిష్టంగా అమలయ్యాయని గుర్తు చేశారు. ఒక్కో హామీని ప్రజల మనోభావాలను నమ్ముకుని, నిబద్ధతతో అమలు చేయడంలో జగన్ రాజీ పడలేదని తెలిపారు. ఎలాంటి మాయ మాటలు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయడం ద్వారా పాలనలో పారదర్శకత నెలకొల్పారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక అమ్మఒడి పథకం నుండి లక్షలాది తల్లులను తొలగించడం దుర్మార్గమైన చర్య అని నాయకులు విమర్శించారు. విద్యను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వ విధానం కష్టపడే తల్లులపై గిలాటిన్ తూట్లుగా మారిందని పేర్కొన్నారు. "ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ వర్తింపజేస్తామన్నారు, కానీ అధికారంలోకి రాగానే కోతలు విధించడం ఏ నైతికతకు తీరుతుంది?" అంటూ ప్రశ్నించారు.రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పటి వరకు పైసా కూడా ఇవ్వకపోవడం దారుణమని, రైతన్నలను గౌరవించే మన సంస్కృతి మీద తూట్లు పేల్చిన చరిత్ర చంద్రబాబుదేనని అన్నారు. ఇదే విధంగా, నిరుద్యోగులకు హామీ ఇచ్చిన భృతి, ఉచిత బస్సుపాస్, జూనియర్ లాయర్లకు మాసపు స్టైపెండ్, వృద్ధులకు 50 ఏళ్లకే పింఛన్ వంటి ప్రతి హామీ శూన్యంగా మిగిలిందని వారు ధ్వజమెత్తారుఈ మోసపు పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తదీ అని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రతి కుటుంబానికీ ఈ మోసపు మాటల వెనక దాగిన కుట్రను తెలియజేయాలని పిలుపునిచ్చారు. "ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసిన చంద్రబాబు గారికి మళ్లీ అవకాశం కల్పించకూడదు. ప్రజలు మరోసారి మోసపోవద్దు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ %ఢ% నియోజకవర్గ యువజన అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యదర్శులు అల్తాఫ్,మద్దిలేటి, గుర్వ మాభాష, జెరుబండి రఘువీర, చాకలి నరేష్, పట్టణ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కపట్రాల సలీమ్, కార్యవర్గ సభ్యులు మంజునాథ్, 2వ వార్డు ఇంచార్జ్ గడిగే చంద్ర,15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్,18వ వార్డు ఇంచార్జ్ బోయ సోమేశ్,జాతీయ కుర్ని యువసేన జిల్లా అధ్యక్షులు మాచాని రఘు,24,25వ వార్డుల నాయకులు రవిచంద్ర, నారాయణ స్వామి, బొబ్బత్తి నాగరాజు, రామచంద్ర రెడ్డి, గురు ప్రసాద్, రమేష్, ఖాజా, వెంకటేష్, చాంద్ భాష, టీ. వేణు, చంద్ర మోహన్ రెడ్డి, ఓబులేశు, నాగరాజు కె. మోహన్, షరీఫ్, రవి కుమార్, గౌస్, సోషల్ మీడియా సభ్యులు కదిరికోట రాజు, జశ్వంత్ పాల్గొన్నారు.

# ఆదాని విద్యుత్తు స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి. ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి సర్దుబాటు చార్జీలు ప్రభుత్వమే చెల్లించాలి కెవిపిఎస్ సిఐటియు కెవిపిఎస్ కార్యాలయంలో సిఐటియు కెవిపిఎస్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు జులై 30 బుధవారం మండల బాధ్యుల సమావేశము ఎస్ తిమ్మన్న అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్ దేవ సహాయం సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు వీరు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత జగనన్న ప్రభుత్వం ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ కు విద్యుత్తు స్మార్ట్ మీటర్లను ఒప్పందం కుదిరింది స్మార్ట్ మీటర్ల వల్ల రైతులకు ప్రజలకు వ్యాపారస్తులకు ఆర్థికంగా పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ప్రస్తుతము సర్దుబాటు చార్జీలతో కూటమి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తుందని ఆరోపించారు ఇప్పటికే విద్యుత్ స్మార్ట్ మీటర్లు వాణిజ్య సంస్థలకు పెట్టారని భవిష్యత్తులో ఇంటింటికి ఆదాని విద్యుత్తు స్మార్ట్ మీటర్లు పెట్టడానికి తెలుగుదేశం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తుందని తెలిపారు ప్రస్తుత ఐటి శాఖ మంత్రి లోకేష్ ఇవ్వగలం పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలగొట్టండి అని పిలిపించారు నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 మాసాలు అవుతున్న స్మార్ట్ మీటర్లను తొలగించే ప్రయత్నం చేయలేదు ప్రస్తుతము స్మార్ట్ మీటర్ల విధానం మూడు కేటగిరీలుగా ఉదయం ఒక రేటు మధ్యాహ్నం ఒక రేటు రాత్రి ఒక రేటు స్లాబులుగా చేసి ప్రజల నుండి కూటమి ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు వసూలు చేయడానికి సిద్ధమవుతుందని తెలిపారు సెల్ఫోన్ తరహాలో రీఛార్జి చేస్తే తప్ప విద్యుత్తు ప్రజలకు సప్లై కావడం లేదు ఇటువంటిది విద్యుత్తు స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని సర్దుబాటు చార్జీలను ప్రభుత్వమే భరించాలని కెవిపిఎస్ సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఏమ్మా అంతోని రాజా రమేష్ బి తిమ్మప్ప ఎం రాజు కార్యకర్తలు పాల్గొన్నారు



# తిరుపతి నగరంలో వినాయక నిమజ్జనం

### రోజున మద్యపాన నిషేధం , మద్యం షాపుల నియంత్రణ కొరకు జిల్లా కలెక్టర్ కు వినతిని అందజేసిన తిరుపతి పట్టణ వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూలై 30**

ఆగస్టు 27 వ తేదీ నవినాయక చవితిని పురస్కరించుకుని తేదీ 31.08.2025 న నిమజ్జనం రోజున నగరంలో మద్యపాన నిషేధం , మద్యం షాపుల నియంత్రణ చేయాలని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ.. గడచిన 24 సం?లుగా ఆధ్యాత్మిక నగరమైన తిరుపతి పట్టణంలో దేశంలోని ప్రధాన నగరాలకు సమానంగా వినాయక చవితి ఉత్సవాలను మరియు సామూహిక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలను, ప్రశాంతముగా, క్రమశిక్షణతో, నిర్విఘ్నంగా నిర్వహించుకొనుచున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ ఏడాది 27.08.2025 న వినాయక చవితిని పురష్కరించుకొని తిరుపతి నగరంలో చుట్టుప్రక్కల సుమారు 1000 గణేశ ప్రతిమలను ప్రతిష్టించి వేడుకగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం 5వ రోజు అనగా 31.08.2025 తేదీన ఊరేగింపులు జరిపి సామూహికంగా వినాయక సాగర్, చెన్నాయగుంట చెరువు, దామినేడు చెరువు, గొల్లపల్లి నందు వినాయక ప్రతిమలను నిమజ్జనము చేయనున్నామని తెలిపారు. ఇందుకోసం లైటింగ్, బారికేడింగ్, ప్రథమ చికిత్స, పోలీసు బందోబస్తు, తదితరములకు తగు ఆదేశములు జారీ చేయగలరని కలెక్టర్ ను కోరారు. తిరుపతి నగరానికి వున్న ప్రత్యేకత దృష్ట్యా, సుమారు 30వేల మంది పాల్గొనే అవకాశం ఉందని, సామూహిక నిమజ్జనం కొరకు 31.08.2025న తిరుపతి నగర పరిధిలో మద్యం షాపులు నియంత్రణ / మూసివేయించేందుకు టపాకాయలు నిషేదము, తగిన ఉత్తర్వులు మంజూరు చేయాలని ఉత్సవ కమిటి తరపున కోరుతూ వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆర్.సి.మునికృష్ణ , కరాటే శ్రీనివాస్, ఆకుల సతీష్, గుండాల గోపి, చెన్నం నవీన్ , పార్థు, రెడ్డి బాబు, ఆనంద్, వాసు, భాస్కర్ నాయుడు,సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

# ఆగష్టు 16న తిరుచానూరు శ్రీకృష్ణస్వామి ఆలయంలో గోకులాష్టమి

### - పెద్దశేష వాహనంపై శ్రీకృష్ణస్వామి కటాక్షం

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 30**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామి ఆలయంలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. గోకులాష్టమి రోజున ఉదయం శ్రీకృష్ణస్వామి మూలవర్లకు అభిషేకం, అర్చన నిర్వహిస్తారు. శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీ కృష్ణ స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం స్వామివారికి ఊంజల్‌సేవ జరుగనుంది. రాత్రి 7 నుండి 8.15 గంటల వరకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి కటాక్షించనున్నారు. అనంతరం రాత్రి 8.30 నుండి 9 గంటల వరకు గోపూజ, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. అదేవిధంగా ఆగష్టు 17న ఉట్లోత్సవంను పురస్కరించుకొని మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు స్నపన తిరుమంజనం, తరువాత ఊంజల్‌సేవ జరుగనుంది. సాయంత్రం 6.15 నుండి రాత్రి 7.30 గంటల వరకు స్వామివారికి ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ కారణంగా ఆగష్టు 16న ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవను టీటీడీ రద్దు చేసింది.

# సైబర్ నేరాలపై అవగాహన... మరియు మహిళల హక్కుల భద్రత

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు మరియు రాష్ట్ర హోంశాఖ మంత్రి శ్రీ అనితా మరియు ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బివి జయానాగేశ్వర్ రెడ్డి గారి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై అవగాహన స్థానిక నెహ్రూ నగర్ పందికోన ఈరన్న అధ్యక్షతన శిల్ప టు మహిళా కానిస్టేబుల్ సైబర్ నేరాలపై అవగాహనలో భాగంగా... మహిళలకు స్మార్ట్ ఫోన్ లో వచ్చే అనవసరపు లింకులను బ్యాంకు వాళ్లు అని చెప్పి ఓటీపీలను అడిగేవారు మీకు గిఫ్ట్ వచ్చింది ఓటిపి చెప్పండీ అని ఆర్థిక నేరాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని.దీనితోపాటు మహిళల హక్కులను కూడా భద్రతకు సంబంధించిన అనేక విషయాలను చెప్పడం జరిగింది.

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి -సిపిఐ




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి-**

గోనెగండ్ల జులై 30 బుధవారం:-కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఐ సీనియర్ నాయకులు వి.మద్దిలేటి నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, సహాయ కార్యదర్శి మద్దిలేటి, రైతుసంఘం నాయకులు యూనుస్, లు అన్నారు.బుధవారం మండల పరిధిలోని పెద్దమర్రివీడు గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని సచివాలయం ఉద్యోగస్తులకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కౌలు చేసిన కౌలు రైతులకు గుర్తింపు కార్డు ఇవ్వాలి.అలాగే గుర్తింపు కార్డు ఉన్న రైతులకు సబ్సిడీ విత్తనాలు,ఇన్ పుట్ సబ్సిడీ, వారికి బ్యాంకు లో క్రాఫ్ లోన్ సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బోగ్గు మద్దిలేటి,కాడప్ప, సిపిఐ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# వాతావరణ బీమా గడువు ఆగస్టు 15 వరకు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

పత్తికొండ జులై 30 బుధవారం మండలంలోని కోతిరాల దూదెకొండ రైతు సేవ కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలోని ఉన్నటువంటి రెవెన్యూ గ్రామాల వారిగా సర్వేనెంబర్ వారిగా సాగు చేసిన పంటలను ప్రతి ఒక్క రైతు తప్పనిసరి ఈ పంట లో నమోదు చేసుకోవాలి2 వాతావరణ బీమా పంటలైన వేరుశనగ పత్తి క్రాప్ ఇన్సూరెన్స్ కట్టుకొనడానికి గడువు పెంచడం జరిగింది కావున సాగుచేసిన రైతులు మీరు క్రాప్ లోను పొందిన బ్యాంకుకు వెళ్లి వాతావరణ బీమా కొరకు ఈ క్రాప్ లోను అకౌంట్లో బీమాకు కావలసిన డబ్బులు జమ చేసి ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకొనుటకు ఫామ్ చెల్లించి బ్యాంకు వారి నుండి ఓటీపీ పొందిన తర్వాత ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకొనుటకు

నమోదు చేయబడును ఆప్టిమమ్ ద్వారా నమోదు చేసుకోవాలి3 దిగుబడి ఆధారంగా పండించే పంటలైన కంది ఆముదం కొర్ర రాగి సజ్జ జొన్న ఉల్లి మిరప మొదలగు పంటలకు ఈనెల 31 తారీఖున ఆఖరి తేదీ ఉన్నది కావున %జూజ% సెంటర్ ద్వారా గాని మీసేవ ద్వారా గాని పంటలకు క్రాపు ఇన్సూరెన్స్ నమోదు చేసుకొని సమీప రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకొనుటకు అర్జీలు





స్వీకరించబడినవి కావున రైతులు సమయం చాలా తక్కువగా ఉన్నందున రైతులు క్రాఫ్ట్ ఇన్సూరెన్స్ త్వరగా నమోదు చేసుకోగలరు4 అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులు కొరకు ప్రభుత్వం అందించే డబ్బులు పొందాలి అంటే కచ్చితంగా NPCI లింకు తప్పనిసరి ఉండాలి NPCI లింకు కానటువంటి రైతుల జాబితా గ్రామంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో డిస్ప్లే చేయడం జరిగినది NPCI Link కొరకు మీకు ఎకౌంటు పొందిన బ్యాంకుకు వెళ్లి మీ యొక్క బ్యాంకు అకౌంట్ కి ఆధార్ కి లింకు చేయించుకోవాలి అలాగే NPCI లింకు కోసము బ్యాంకులో ఈ కేవైసీ చేసి మీ యొక్క మొబైల్ నెంబర్ కి లింక్ చేసుకొని బ్యాంకులో అప్డేట్ చేయించుకోవాలి ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది ప్రకాష్ మానస రాజేశ్వరి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనాథ్ రియాజ్ భాష పాల్గొన్నారు ఏ వెంకటరాముడు మండల వ్యవసాయ అధికారి పత్తికొండ



# క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 30**

క్షయ అంటువ్యాధి కనుక, క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం తిమ్మందొడ్డి గ్రామంలో క్షయ వ్యాధి నియంత్రణ క్యాంపు ఏర్పాటు చేశారు. గ్రామంలో 104 వాహనం వద్ద 60 సంవత్సరాలు పైబడిన వారికి బిపి, షుగర్, ఆయాసం, దగ్గు లక్షణాలున్న వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణమైన వ్యక్తులకు ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల పాటు మందులు పంపిణీ చేస్తుందని, అలాగే పోషకాహారం కొరకు ప్రతినెల 1000 రూపాయలు చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. టీబీముక్త అవ్యాన కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో క్షయ వ్యాధిని నియంత్రించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని, తగిన జాగ్రత్తలు తీసుకుంటే క్షయ వ్యాధిని ఆరు నెలల్లోపు పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబి సూపర్వైజర్ వేణుగోపాల్ ఆచారి, నాగ మహేంద్ర, ఎంఎల్హెచ్పి మంగమ్మ, ఏఎన్ఎం హేమలత మరియు ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువల్లో నీరు నిలవకుండా చర్యలు చేపట్టండి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూలై 30.**





డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం 31 వ వార్డులోని బొమ్మగుంట తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ రేవతి, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండడం వలన దోమలు వ్యాపిస్తున్నాయని పిర్యాదులు వస్తున్నాయని అన్నారు. నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టి, దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మగుంటలో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టి, త్రాగునీరు సరైన సమయంలో పంపిణీ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట 31వ వార్డు సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, డిసిపి ఖాన్, ఏసిపి బాలాజి, డి.ఈ.లు మధు, శిల్ప, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# భవిష్యత్ సోలార్ విద్యుత్‌దే !

ఇంధన వనరులు తరగిపోవడం, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఖరీదైనవిగా మారడంతో ఇప్పుడు సోలార్ విద్యుత్‌పై దృష్టి పడింది. కేంద్రం కూడా సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇస్తోంది. అందుకు తగ్గట్లుగా వ్యక్తిగత ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే సబ్సిడీలు ఇస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో సోలార్‌పై పరిశోధనలు పెరగాలి. ఎపి సిఎం చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ ఉత్పత్తిపై పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. అలాగే సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రీన్ ఎనర్జీ తమ ప్రాధాన్యంగా చెబుతున్నారు. ఇది సాకారమైతే మంచి ఫలితాలు వస్తాయి. అలాగే సోలార్ ఎనర్జీ ఉత్పత్తితో పాటు నిల్వ చేసుకునే అవకాశాలపైనా పరిశోధనలు జరగాలి. కేంద్ర రాష్ట్రాలు కలసి ఈ దిశగా అడుగులు వేయాలి. సోలార్ విద్యుత్‌పై జాతీయ విధానాలకు ప్రయత్నాలు చేయాలి. తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా గ్రామాలకు వెలుగులు విరజిమ్మాలి. అయితే ఇది జాతీయ సమస్య. దీనిపై జాతీయ విధానం రావాలి. సంప్రదాయ విద్యుత్‌తో పోలిస్తే సోలార్ విద్యుత్ ఖరీదైనదిగా చెబుతున్నారు. కానీ అధ్యయనం, పరిశోధనలు చేస్తే దీనిని చౌకగా తాయరు చేసే విధంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి. ఈ క్రమంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తిని చౌకగా ఉత్పత్తి చేసి దేశంలో మారుమూల గ్రామాల్లో సైతం వెలుగులు నింపేలా చేయవచ్చు. ఇది పాలకుల చిత్తశుద్ధి, సమర్థతపై ఆధారపడి ఉంటుంది. నిరంతర విద్యుత్ అందితేనే ప్రగతి వేగం పుంజుకుంటుంది. భవిష్యత్‌లో మరిన్ని పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంటుంది. నిజానికి మనదేశంలో అనేక సహహజ వనరులు ఉన్నాయి. వాటిని ఉపయోగించాలి. నిరంతర విద్యుత్ సాధిస్తే దానికి అనుబంధంగా అనేక విధాలుగా దేశం పురోగమిస్తుంది. సోలార్‌తో నడిచే వాహనాలు కూడా రాగలవు. ఎలక్ట్రిక్ వాహనాలు మెల్లగా వస్తున్నాయి. దీని మార్కెట్ కూడా పెరుగుతోంది. దీంతో సోలార్ విద్యుత్ పెరిగితే అప్పుడు పెట్రో ఉత్పత్తులపైనా భారం తగ్గుతుంది. దేశంలోనే సోలార్ ఉత్పత్తుల కు మంచి ఆదరణ ఉంటుంది. నిజానికి రోడ్లు, మంచినీరు, విద్యుత్ అన్ని గ్రామాలకు ఇవ్వగలిగితే అంతకుమించిన అభివృద్ధి మరోటి ఉండదు. మనదేశంలో వనరులకు కొదవ లేదు. సోలార్ అందుబాటులోకి వస్తే ...కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యత పెరుగుతుంది. అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిని కూడా చేపడుతున్న కంపెనీలు ముందుకు రాగలవు. పారిశ్రామిక సెజ్‌లలో ప్రత్యేక రాయితీలు కల్పించవచ్చు. దీంతో పెట్టుబడి దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగడం లేదు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే కంపెనీలను ప్రోత్సహించాలి. ఆ దిశంగా మన ఐఐటిలు పరిశోధనలు జరపాలి. దీనిపై పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. మేకిన్ ఇండియా అంటున్న ప్రధాని మన ఐఐటిల్లో సోలార్ విద్యుత్ పరిశోధనలకు పెద్దపీట వేయాలి. అంతే కాకుండా ఉన్న పరిశ్రమలను సోలార్‌తో నడిపించే అవకాశం ఉన్నవాటికి అదనంగా విస్తరించు కోవడానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహించాలి. టెస్లా, మహింద్రా, టాటా సహా అనేక కంపెనీలు విద్యుత్ వాహనాలు విడుదల చేస్తున్నాయి. వీటికి ఛార్జింగ్ సమస్యలు ఉన్నాయి. విదేశాల్లో ముఖ్యంగా అమెరికా తదితర యూరోప్ దేశాల్లో ఉన్నట్లుగా దారిపొడవునా ఛార్జింగ్ స్టేషన్లు రావాలి. అప్పుడే విద్యుత్ వాహనాలకు గిరాకీ పెరుగుతుంది. తద్వారా కర్బన ఉద్గారాల విడుదల తగ్గతుంది. దేశంలో తొలి సారిగా ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమోటివ్ టెక్నాలజీ ధృవీకరణ పొందిన ఉత్పాదనతో ఎలక్ట్రిక్ వాహనాల ను విడుదల చేసింది. గుమ్మడిదల మండలం అన్నారం పారిశ్రామికవాడ లోని సోలార్ ప్రీమియర్ మాడ్యుల్ పరిశ్రమ రాయితీలను సద్వినియోగం చేసుకోవడానికి అదనంగా మరో సోలార్ యూనిట్‌ను విస్తరించింది. పెట్టుబడులు పెట్టి ఉన్న పరిశ్రమను అదనంగా విస్తరించింది. దీంతో అదనంగా 200 మెగావాట్ల విద్యుత్ తయారుచేయనుంది. అంతే కాకుండా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేసి విడుదల చేశారు. అవసరమైన నైపుణ్య శిక్షణ ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సోలార్ ఉత్పత్తి పెరిగితే పెట్రోల్, డీజిల్ వాహనాలకు స్వస్తి పలకనుంది. ఈ - వాహనాలు వస్తే వాయు కాలుష్యం తగ్గి పర్యావరణం ను రక్షించే విధంగా మారనుంది. సోలార్ పరిశ్రమలను స్థాపించే వారికి రాయితీలను విస్తరిసామని కూడా ప్రభుత్వాలు ప్రకటించాయి. సంగారెడ్డి పరిశ్రమ వ్యాపార విస్తరణలో భాగంగా వచ్చే ఐదేండ్ల కాలంలో ఈయూనిట్ సామార్థ్యాన్ని వెయ్యి మెగావాట్ల పెంచనున్నారు. దీంతో రాష్ట్రంలో నీటి విద్యుత్‌కు తోడుగా సోలార్ విద్యుత్ రానుంది. ఇందు కోసం రూ. 12 వందల కోట్ల పెట్టుబడితో ప్రత్యేక యూనిట్‌ను ఏర్పాటు కానుంది. పైలట్ ప్రాజెక్ట్‌గా పరిశ్రమలో సోలార్ వాహనాలు, అదనంగా సోలార్ విద్యుత్‌ను తయారు చేయనున్నారు. దీని వల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

# పత్తిలో గులాబీ రంగు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి.

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూలై 30**



పత్తి పంటలో ప్రస్తుతం గులాబీ రంగు పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని కర్నూల్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.డి.ఏ సాల్ రెడ్డి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలం బ్రాహ్మణదొడ్డి గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంటలో పచ్చపురుగు, తెల్ల దోమ మరియు పేను బంక నివారణకు ఒక లీటర్ నీటికి ఐదు గ్రాముల అసిటామ ఫ్రైడ్ మరియు ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల తయోమితాక్సీమం పిచికారి చేసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులకు యూరియా పంపిణీ చేశారు. రాబోయే కాలంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతు నానో యూరియా మరియు నానో డిఏపి వాడకాన్ని ఉపయోగించాలని ఏడిఏ సాల్ రెడ్డి తెలిపారు. అనంతరం ఉద్యానవన అధికారి మదన్మోహన్ మాట్లాడుతూ ఉల్లి మరియు ఉద్యాన పంట సాగులో రైతులు సలహాలు,సూచనలు పాటించాలని తెలిపారు. అనంతరం రైతులకు మినుముల మినీ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హిమబిందు, వీహెచ్ఏ హనీఫ్ ఎంపీఈఓలు భాస్కర్, వెంకటేశ్వర్లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

**ఏటా హామీలే తప్ప ఆఉకునే ప్రయత్నం లేదు**

**వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు**

**ఏలూరు:** ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుతు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది.



బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు.

ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి.

వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

# మున్సిపాలిటీలో అక్రమ లేఔట్లను క్రమబద్ధీకరించుకొనే అవకాశం... కమిషనర్.

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు జూలై 30:**




రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల పరిధిలో అక్రమ లేఅవుట్లు వేసుకున్న వారికి క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని నందికొట్కూరు మున్సిపాలిటీ కమిషనర్ ఎస్ బేబీ బుధవారం తెలిపారు. నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ లేఅవుట్లు వేసుకున్న యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారి రంగస్వామి మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ లేఅవుట్లు వేసుకున్న యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసుకోవాలని జూలై 26 రాష్ట్ర రాష్ట్ర మున్సిపల్ సాధారణ పరిపాలన శాఖ జీవో జారీ చేసిందని ఆయన తెలిపారు.కావున ఈ ఏడాది 30.06.2025 లోపల రిజిష్టరు కాబడిన ప్లాట్లు, వేసిన అనధికార లేఔట్లను ఈ పథకం క్రింద క్రమబద్ధీకరించుకోవచ్చు అని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం వారు నిర్దేశించిన నియమనిబందనలను అనుసరించి దరఖాస్తులను నమోదు చేసుకోని, అనదికార లేఔట్లను క్రమబద్ధీకరించుకోవలసినదిగా తెలియజేస్తూ. ఈ సదావకాశమును సద్వినియోగము చేసుకొనవలసినదిగా పట్టణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఉత్తేజిత దినపత్రిక



# పంటలు నష్టపోయిన రైతులకు పదివేల పరిహారం

**కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కరువు రాక**

**రైతన్నలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు**

**వ్యవసాయాన్ని అధఃపాతాళానికి తీసుకెళ్లిన రేవంత్**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్**



**హైదరాబాద్:** కరువుతో పాటు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. నీరు అందక, కరెంట్ లేక పంటలు ఎండిపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పదివేల పరిహారం అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం చేస్తే.. రేవంత్ రెడ్డి కరువు పెంచడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశమంతా కరువు ఉందని చేతగాని మాటలు చెబుతూ.. రైతుల నోట్లో మట్టిగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి రాజ్యంలో ఖాళీ బిందెల ప్రదర్శన కనిపిస్తుందని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం పట్టణంలో అయితే మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రతిరోజు ఇంటింటికీ తాగునీరు వచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కదా.. వాళ్లను అడిగి సాగు నీరు కాకపోయినా కనీసం తాగు నీరు అయినా ఎందుకు తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు.

# సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి !

తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేకంటే..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అంటే బాగుంటుంది. యువకుడైన రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలసి చేస్తున్న పాలనాతీరు పట్ల ప్రజల్లో ఓ నమ్మకం..భరోసా పెరిగింది. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ఏవగింపు కలిగిలా...వారిని మరింత అసహ్యించుకునేలా చేస్తున్నాయి. చేసిన అప్పుల గురించి, అక్రమాల గురించి కాకుండా ఎదురు దాడితో చేస్తున్న విమర్శలు సామాన్యుల్లో బిఆర్ఎస్ వారిపట్ల మరింత అసహ్యం కలుగుతోంది. మేడిగడ్డపై కెసిఆర్ చేస్తున్న విమర్శలు చూస్తుంటే ఆయనలోని అసహనం బయటపడింది. మేడిగడ్డ కుంగిపోతే... బాధ్యతారహితంగా మాట్లాడారు. ఇంతకన్నా దారుణం ఉండదు. పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం శోచనీయం. అసెంబ్లీకి రాకుండా టివిల్లో చర్చ చేస్తానని చెప్పడం ఆయన అసహనానికి పరాకాష్టగా చూడాలి. హరీష్‌రావు, కెటిఆర్, కవితలు కూడా చేస్తున్న విమర్శలు ప్రజల్లో ఇప్పుడు బాగా చర్చగా మారాయి. రచ్చబండ చర్చల్లో రేవంత్ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న హామీలపై బాగా చర్చ సాగుతోంది. ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు అన్నది గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరంగా మారింది. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సిలిండర్ కూడా మహిళలకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమంగా చెప్పుకోవాలి. అందుకే బిఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర వ్యతిరేకత మొదలయ్యింది. గతంలో ఉన్న సానుభూతి కూడా పోగొట్టుకుంటున్నారు. మేమే తెలంగాణ తెచ్చామని ఇప్పటికీ చెప్పు కోవడం సిగ్గుచేటు. ప్రజలంతా కలిసి పోరాడితేనే తెలంగాణ వచ్చింది. కేవలం కెసిఆర్ పోరాడితే రాలేదని గుర్తించలేకపోతున్నారు. అధికారం పోవడంతో ఉండలేకపోతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ఆయన తో పాటు, మంత్రులు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. అదేపనిగా బిఆర్ఎస్‌ను వారు విమర్శలు చేయడం లేదు. కేవలం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు విమర్శలపై మాత్రమే ఖండిస్తున్నారు. అప్పులు ఎలా జరిగాయో ప్రజలకు వివరిస్తున్నారు. ఇక వందరోజుల పాలన అంతా సజావుగా సాగుతోంది. అయితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి , ఆయన టీమ్ కేవలం వారు హామీ ఇచ్చిన పనులను మాత్రమే చేసి చూపారు. కానీ హామీ ఇవ్వని పనులు గ్రామాల్లో కోకొల్లలు. మంత్రులు ఎవరికి వారు వారి శాఖల్లో ఉన్న సమస్యలపై స్పందించాల్సి ఉంది. ప్రధానంగా పంచాయితీల్లో అంటే..గ్రామాల్లో ఇంటి వారసత్వం కొడుకులు లేదా కూతుళ్లకు బదిలీ అయ్యేది. తండ్రి చనిపోగానే ఓ తెల్ల కాగితం రాస్తే..బదిలీ చేశారు. ఈ పద్దతిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసింది. గ్రామాల్లో ఇళ్లను కూడా తండ్రి మరణానంతరం బదిలీ చేసుకునేలా ఉన్న వెసలుబాటును పునరుద్దరించాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో అటెండర్ దగ్గర నుంచి ఇవో వరకు లంచాలు మేయనిదే పనులు చేయడం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకుని కఠిన ఆదేశాలు ఇవ్వాలి. గ్రామస్థాయిలోనే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహించాలి. అవసరమైతే చట్టం చేయాలి. ప్లాస్టిక్, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ మోరీల్లో, రోడ్లపై వేశాక..పారిశుద్ద సిబ్బందితో ఎత్తివేయించడం కన్నా...వారు చెత్తా చెదారంతో పాటు ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయట వేయకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిని తక్షణ కర్తవ్యంగా స్వీకరించాలి. ఇకపోతే గతంలో వైఎస్ అధికారంలో ఉన్నా తరవాత కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య, పదేళ్ల కెసిఆర్ పాలనలో దేవాదాయ భూములు అన్యాకాంతం అయ్యాయి. కౌలుకు తీసుకున్న దేవాలయ భూములకు కౌలు చెల్లించడం లేదు. కొన్నిచోట్ల కౌలుదారులు ఎమ్మార్వోల ను మేనేజ్ చేసి తమ పేరున పట్టాలుగా రాయించుకున్నారు. ధరణిలో ఎక్కించుకున్నారు. ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుంటే ధూపదీప నైవేద్యాలకు డబ్బులు విదల్చాల్సిన అవసరం రాదు. ఇకపోతే కోతుల భయంతో ప్రజలు గ్రామాల్లో పంటలు వేయాలంటే భయపడుతున్నారు. ఇళ్లల్లో పాదులు కూడా పెట్టుకోవడం లేదు. ఇంటిముందున్న చెట్లను నరికేస్తున్నారు. ఇళ్లకు గేట్లు వేసుకుని కూర్చుఉంటున్నారు. ఇది ఓ ప్రధాన సమస్యగా మారింది. కుక్కల బెడదీ తీవ్రంగా ఉంది. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. కోతుల బెడదను తొలగించేందుకు లేదా తరలించేందుకు మార్గాలను అటవీశాఖ ఆలోచన చేయాలి. ఇది యువతకు ఉపాధిగా కూడా మార్చవచ్చు. దీనిపై మంత్రి కొండా సురేఖ ఆలోచన చేయాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీతలు ఎక్కడా జరగలేదు. మిషన్ కాకతీయ పేరుతో నిధులు మింగారు. అలాంటి చెరువులను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పునరుద్దరించాలి. చెరువుల ఆక్రమణలను తొలగించాలి. గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడా ముఖ్యంగా గమనించాలి. గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలి. నగరం నుంచి వెలపలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు , సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయాలి. ఇవన్నీ కొన్ని సమస్యలు మాత్రమే. ఎందుకంటే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది.

# సిల్క్యారా టన్నెల్ నుంచి 41 మందిని రక్షించిన ర్యాట్ హోల్ మైనర్ ఇల్లు కూల్చేసిన అధికారులు



ఉత్తరాఖండ్ టన్నెల్ ప్రమాదానికి ముందు ర్యాట్ హోల్ మైనర్స్ పేరును ఎవరూ ఎక్కువగా విని ఉండరు. కానీ టన్నెల్‌లో ఇరుకున్న కార్మికులను రక్షించడంలో వీరు చేసిన కృషి తర్వాత అందరికీ సుపరిచితులుగా మారారు. కార్మికులను విజయ వంతంగా బయటకు తీసుకురావడంలో ర్యాట్ హోల్ మైనర్లది కీలక పాత్ర. యంత్రాలు కూడా చేయని పనిని వారు పూర్తి చేశారు.. తమ ప్రాణాలను పణంగా పెట్టి శిథిలాలను తొలగిం చి, 41 మందిని బయటకు తీసుకొచ్చారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ సిల్క్యారా సొరం గంలో చిక్కుకున్న 41 మందిని ప్రాణాలతో తీసుకురావడంతో కీలక పాత్ర పోషించిన ర్యాట్-హోల్ మైనర్ వకీల్ హసన్ ఇంటిని ఢిల్లీ అధికారులు కూల్చివేశారు. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు మాత్రం ఖజూరి ఖాస్ గ్రామంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలో భాగంగా కూల్చివేత జరిగిందని చెప్పడం గమనార్హం. విస్తరణ పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలోని అనేక ఇళ్లను కూడా కూల్చివే శామని పేర్కొన్నారు. కూల్చివేతల గురించి డీడీఏను సంప్రదించగా.. 'ఖజూరి ఖాస్ గ్రామంలో సేకరించిన భూముల్లో ఆక్రమణలను తొలగించడానికి ఫిబ్రవరి 28న కూల్చివేత డ్రైవ్ నిర్వహించాం.. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలో భాగం.' అని తెలిపింది. తన ఇంటిని కూల్చేసిన వీడియోను హసన్ ఆన్‌లైన్‌లో షేర్ చేశారు. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా తన కుటుంబం నివాసాన్ని కూల్చివేయడంపై ఆవేదన చెందాడు. ఈ ఘటనకు సంబంధించి తాను పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. వీడియోలో ఉన్న మరో రెస్క్యూ టీమ్ సభ్యుడు మున్నా ఖురేషి తమను పోలీసులు కొట్టారని ఆరోపించారు. పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్టు ఢిల్లీ పోలీస్ అధికారి ఒకరు ధ్రువీకరించారు. ఎటువంటి శాంతిభద్రతల ఇబ్బంది కలగకుండా పోలీసులతో భద్రతను ఏర్పాటుచేసినట్టు చెప్పారు. ర్యాట్ హోల్ మైనింగ్ బృందంలోని హసన్, మరో ఐదుగురు సభ్యులు ఖజూరి ఖాస్‌లో నివసిస్తున్నారు. మిగిలిన వారు ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందినవారు. ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న సిల్క్యారా సొరంగంలోని చిక్కుకున్నవారిని బయటకు తీసుకురావడంతో వీరి ప్రత్యేక మైనింగ్ పద్ధతులు కీలక పాత్ర పోషించాయి. నవంబర్ 12 న సొరంగం కూలిపోవడంతో 41 మంది కార్మికులు సుమారు 17 రోజుల పాటు లోపల చిక్కుకుపోయారు. చివరకు తీవ్రంగా శ్రమించిన బయటకు తీసుకొచ్చారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇతరులను కాపాడిన హసన్ ఇలా తన ఇంటిని కోల్పోవడం చాలా బాధాకరం. ఇంటిని కూల్చే ముందు అధికారులు, ప్రభుత్వం ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఉండాల్సింది.

**కూల్చివేతల గురించి డీడీఏను సంప్రదించగా.. 'ఖజూరి ఖాస్ గ్రామంలో సేకరించిన భూముల్లో ఆక్రమణలను తొలగించడానికి ఫిబ్రవరి 28న కూల్చివేత డ్రైవ్ నిర్వహించాం.. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిలో భాగం.' అని తెలిపింది. తన ఇంటిని కూల్చేసిన వీడియోను హసన్ ఆన్‌లైన్‌లో షేర్ చేశారు. ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా తన కుటుంబం నివాసాన్ని కూల్చివేయడంపై ఆవేదన చెందాడు. ఈ ఘటనకు సంబంధించి తాను పోలీసు స్టేషన్‌కు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొన్నారు. వీడియోలో ఉన్న మరో రెస్క్యూ టీమ్ సభ్యుడు మున్నా ఖురేషి తమను పోలీసులు కొట్టారని ఆరోపించారు.**

# హోటల్‌లో నోట్ రాసి.. కెనడాలో అదృశ్యం



పాకిస్థాన్ అంతర్జాతీయ విమానయాన సంస్థ (పీఐఏ) విదేశాలకు నడుపుతోన్న విమానాల్లో సిబ్బంది వరుగా కనిపించకుండా పోతున్నారు. కేవలం కెనడాకు వెళ్లినవారు మాత్రమే మిస్సవుతున్నారు. వరుసగా నెల రోజుల్లో ఇద్దరు ఎయిర్ హోస్టెస్‌లు ఆ దేశంలో దృశ్యమయ్యా రు. కానీ, ఏడాదిలో వీరి సంఖ్య 9 దాటేసింది. ఇలా ఎందుకు జరుగుతుందో తెలియక పీఐఏ జుట్టుపీక్కుంటోంది. కానీ, పాక్‌లో ప్రస్తుత పరిస్థితులే వారిని ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రేరేపించినట్లు నివేదికలు పేర్కొనడం గమనార్హం. విధుల్లో భాగంగా విమానంలో కెనడాకు వెళ్తోన్న పలువురు పాకిస్థాన్ ఎయిర్‌హోస్టెస్‌లు పత్తాలేకుండా పోతున్నారు. ఏడాది వ్యవధిలో తొమ్మిది మంది పాకిస్థాన్ ఎయిర్‌హోస్టెస్ అదృశ్యమయ్యారు. కెనడాలో వరుసగా అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. గత నెలలో ఒకరు కనిపించకుండా పోగా.. తాజాగా మరో మహిళా సిబ్బంది తప్పిపోయారు. ఇస్లామాబాద్ నుంచి కెనడాలోని టొరంటోకు వెళ్లిన పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన పీకే-782 విమానంలో మరియం రజా అనే ఎయిర్ హోస్టస్ ఉన్నారు. అయితే, విమానం టొరంటోకు చేరుకున్న తర్వాత అక్కడ ఓ హోటల్‌లో మరియం ఉన్నారు. కానీ, మర్నాడు కరాచీకి రావాల్సిన ఆ విమానంలో ఆమె విధులకు హాజరుకాలేదు. దీంతో ఆమె బస చేసిన గదిని తనిఖీ చేసిన అధికారులకు యూనిఫామ్‌తోపాటు 'థ్యాంక్యూ పీఐఏ' అని రాసి ఉన్న లేఖ కనిపించింది. మరియం రజా గత పదిహేనేళ్లుగా పీఐఏలో పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. పీఐఏ అధికార ప్రతినిధి అబుల్లాహ్ హఫీజ్ ఖాన్ ప్రకారం.. తమ సిబ్బంది టొరంటోలో అదృశ్యం కావడం ఈ ఏడాది ఇది రెండోదని పేర్కొన్నారు. గత నెలలో తమ సంస్థలో పనిచేస్తోన్న ఫైజా ముఖ్తార్ అనే ఎయిర్ హోస్టెస్ కనిపించకుండాపోయారని తెలిపారు. ఆమె కరాచీ నుంచి కెనడాకు వెళ్లిన విమానంలో ఉన్నారని, అక్కడ దిగిన తర్వాత తిరిగి విధులకు రాలేదని చెప్పారు. సిబ్బంది కెనడాలో దిగిన తర్వాత అదృశ్యం కావడం ఇదే మొదటిసారి కాదు. ఇది 2019 నుంచి మొదలైం ది. ఇటీవల ఇది మరింత పెరిగినట్లు తెలుస్తోంది. గత ఏడాది ఏడుగురు పీఐఏ సిబ్బంది కెనడాలో కనిపించ కుండా పోయినట్లు నివేదికలు చెబుతు న్నాయి. అయితే, ఇలా అదృశ్యమైన ఎయిర్ హోస్టెస్‌లు కెనడాలో ఆశ్రయం పొందుతున్నట్లు పాకిస్థానీ ఎయిర్‌లైన్స్ భావిస్తోంది. కొన్నేళ్ల క్రితం డ్యూటీలో ఉంటూ కెనడాకు పారిపోయిన ఓ మహిళా సిబ్బంది అక్కడ స్థిరపడ్డారు. ఆమె మిగతారికి సలహా ఇవ్వడంతో వారు కూడా అదే బాట పట్టినట్లు సదరు విమానయాన సంస్థ వెల్లడించింది. కెనడాలో ఆశ్రయం పొందే విధానం సరళంగా ఉండటంతోనే ఇలాంటి ఘటనలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నట్లు పీఐఏ పేర్కొంది. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కెనడా అధికారు లతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. విమానయాన సంస్థ వాదన ఇలా ఉన్నప్పటికీ.. సిబ్బందికి తక్కువ వేతనాలు, భవిష్యత్తుపై నెలకొన్న భయంతోనే కెనడా చేరుకున్న అనంతరం అదృశ్యమవుతున్నారని అంచనా వేస్తున్నారు. అమెరికా రచయిత్రి జాక్వెలిన్ కెన్నెడీ 1962లో పాకిస్థాన్ ఎయిర్‌లైన్స్‌ను 'గ్రేట్ పీపుల్ టు ఫ్లై విత్' అని సంబోధించారు. అప్పటి నుంచి అదే పీఐఏ నినాదంగా మారింది. కానీ, అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. పాక్ తీవ్ర ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోంది. దేశంలో కష్టాలు చుట్టుముట్టడంతో భవిష్యత్తును వెదుక్కుంటూ విదేశాలకు చాలా మంది వలసపోతు న్నారు. 2023లో రికార్డుస్థాయిలో పాక్ నుంచి వలసపోయారు. ఎయిర్ హోస్టెస్ కూడా తమ భవిష్యత్తు కోసం ఆందోళన చెందుతూ కెనడాలో ఉండిపోవాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.

# బీజేపీ ఎత్తులకు కాంగ్రెస్ కౌంటర్..




రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటేసి గీత దాటిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ షాక్ ఇచ్చారు. వీరు విప్‌ను ధిక్కరించి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన విషయం తెలిసిందే. వీరి చర్యల కారణంగా కాంగ్రెస్ అభ్యర్థి ఓటమిపాలయ్యారు. దీని వెనుక బీజేపీ హస్తం ఉందని అధికార కాంగ్రెస్ ఆరోపించింది. ఇక, ఓటింగ్ తర్వాత ఎమ్మెల్యేలు శిమ్లా నుంచి హరియాణాకు వెళ్లారు. తొలుత పంచకులలోని అతిథి గృహానికి వెళ్లిన వారు ఆ తర్వాత అజ్ఞాత ప్రాంతానికి వెళ్లారు.హిమాచల్ ప్రదేశ్ లో రాజకీయ సంక్షోభం గురువారం అనూహ్య మలుపు తిరిగింది. రాజ్యసభ ఎన్నికల్లో గీత దాటిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకున్నారు. పార్టీ విప్‌ను ధిక్కరించి, క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ కులదీప్ సింగ్‌ను మంత్రి హర్షవర్ధన్ కోరారు. దీంతో ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం స్పీకర్ అనర్హులుగా ప్రకటించారు. మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల పోలింగ్ సందర్భం గా ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీకి ఓటేయడంతో పాటు, ముగ్గురు స్వతంత్ర సభ్యులు ఆ పార్టీకి మద్దతు పలకడంతో శాసనసభలో కాంగ్రెస్, బీజేపీల బలాలు సమానమయ్యాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సుఖు గురువారం ఉదయం అల్పహార విందు భేటీ నిర్వహించారు. ఆ సమావేశానికి 32 మంది సభ్యులు మాత్రమే హాజరైనట్టు తెలుస్తోంది. మరో 8 మంది సభ్యులు హాజరుకాకపోవడంతో కాంగ్రెస్ సర్కారు తక్షణమే అప్రమత్తమైంది. ఆరుగురు సభ్యులపై చర్యలు తీసుకుంది. సీఎం అల్పాహార విందుకు కొందరు డుమ్మా కొట్టడంతో ప్రభుత్వం మనుగడపై అనుమానాలు నెలకొన్నాయి. సభలో తగినంత మెజార్టీని తగ్గిపోయే ముప్పు ఉండటంతో దీనికి అనుగుణంగా ఆరుగురు సభ్యులపై స్పీకర్ అనర్హత వేటు వేశారు. ఎమ్మెల్యేలు రాజిందర్ రానా, సుధీర్ శర్మ, ఇందర్ దత్ లఖన్‌పాల్, దేవిందర్ కుమార్ భుట్టో, రవి ఠాకూర్, చైతన్య శర్మలపై వేటు పడింది. దీంతో అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 68 నుంచి 62కి పడిపోయి.. సాధారణ మెజార్టీ 32కి చేరుతుంది. కాంగ్రెస్ వెంట 34 మంది సభ్యులు ఉండటంతో తమ ప్రభుత్వానికి ఢోకా లేదని కాంగ్రెస్ నేతలు లెక్కగడుతున్నారు. తమ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగుతోందని సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ధీమాతో ఉన్నారు. తనను రాజీనామా చేయమని హైకమాండ్ కోరలేదని స్పష్టం చేశారు. దాంతో తమ ప్రభుత్వానికి వచ్చిన ముప్పేమి లేదని అంటున్నారు. క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఆరుగురు ఎమ్మెల్యేలు అదే రోజు రాత్రి హరియాణాకు వెళ్లిపోయారు. బుధవారం వారు అసెంబ్లీకి వచ్చినప్పుడు బీజేపీ నేతలు చప్పట్లు కొట్టి ఆ ఎమ్మెల్యేలను అభినందించిన వీడియో వైరల్ అయ్యింది. కేవలం 25 మంది ఎమ్మెల్యేలతో ఉన్న బీజేపీ హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి రాత్రిపగలూ పని చేస్తుందా? అని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ప్రశ్నించారు. 'ప్రజాస్వామ్యంలో ప్రజలకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు ఉంటుంది. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు ఈ హక్కును ఉపయోగించుకుని స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ధనబలం, ఏజెన్సీలతో కేంద్రం అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా ఈ హక్కును బీజేపీ తుంగలో తొక్కాలని చూస్తోంది.' అని ఆమె మండిపడ్డారు.

# కొత్త ఏడాదిలో తొలిసారి తగ్గిన బంగారం ధర..



ఈ కొత్త సంవత్సరం 2025 ప్రారంభమైన రోజు నుంచి వరుసగా పెరుగుతూ భయపెట్టిన బంగారం ధరలు ఎట్టకేలకు తగ్గాయి. ఈ కొత్త ఏడాదిలో తొలిసారి పసిడి ధరలు దిగివచ్చాయి. వెండి రేటు కిలోపై రూ.1000 మేర పడిపోయింది. దీంతో మళ్లీ లక్ష రూపాయల దిగివకు వచ్చింది. ఈ క్రమంలో హైదరాబాద్ మార్కెట్లో జనవరి 5వ తేదీన బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

ఈ 2025 కొత్త సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధరలు వరుసగా పెరుగుతూ బెంబేలెత్తించాయి. రోజు రోజుకూ భారీగా పెరుగుతూ దూసుకెళ్తుండడంతో కొనుగోలుదారులు ఆందోళనచెందారు. అయితే, వారందరికీ అదిరే శుభవార్త. ఈ కొత్త సంవత్సరం 2025లో మొదటి సారి బంగారం, వెండి ధరలు తగ్గాయి. దీంతో ఈ పండగల సీజన్‌లో కొనుగోలుదారులకు ఉపశమనం లభించినట్లయింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు స్థిరంగా కొనసాగుతండడం, దేశీయంగా గిరాకీ తగ్గిన క్రమంలో ధరలు తగ్గినట్లు బులియన్ మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ మార్కెట్లో జనవరి 5వ తేదీ ఆదివారం రోజు ఉదయం 7 గంటల సమయంలో బంగారం రేట్లు ఏ విధంగా ఉన్నాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అంతర్జాతీయ మార్కెట్లో గోల్డ్ రేట్లు..

గ్లోబల్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు క్రితం రోజుతో పోలిస్తే ఇవాళ స్థిరంగానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 2638 డాలర్ల వద్ద ట్రేడింగ్ అవుతోంది. అలాగే స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 29.64 డాలర్ల వద్ద స్థిరంగా ఉంది. మరోవైపు మన భారత దేశ కరెన్సీ రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే గ్లోబల్ మార్కెట్లో రూ.99800 కనిష్ఠ స్థాయిలో అమ్ముడవుతోంది.

హైదరాబాద్‌లో తగ్గిన బంగారం ధర

ఈ 2025లో తొలి నాలుగు రోజులు భారీగా పెరిగిన బంగారం ధరలు ఇవాళ ఎట్టకేలకు దిగివచ్చాయి. జనవరి 5వ తేదీన హైదరాబాద్ మార్కెట్లో 22 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములపై రూ.450 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ. 72 వేల 150 వద్దకు దిగివచ్చింది. ఇక 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు తులంపై రూ. 490 మేర తగ్గడంతో 10 గ్రాముల ధర రూ. 78 వేల 710 వద్దకు తగ్గింది.

రూ.1000 మేర తగ్గిన వెండి ధర

ఈ కొత్త సంవత్సరంలో భారీగా పెరిగి లక్ష రూపాయల పైకి చేరిన వెండి ధర ఇవాళ దిగి వచ్చింది. కిలో వెండి రేటు హైదరాబాద్ మార్కెట్లో ఇవాళ రూ.1000 మేర తగ్గింది. దీంతో కిలో రేటు లక్ష దిగువకు చేరింది. ప్రస్తుతం కిలో వెండి రూ. 99 వేల మార్క్ వద్ద ట్రేడింగ్ అవుతోంది.

అయితే, పైన చెప్పిన ధరల్లో ఎలాంటి ట్యాక్సులు, ఛార్జీలు లేవు. అవన్నీ కలిపితే ప్రాంతాలను బట్టి బంగారం, వెండి రేట్లలో వ్యత్యాసాలు ఉంటాయి. అలాగే ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఉన్న రేట్లు ఇవి. మధ్యాహ్నానికి మారే అవకాశం ఉంటుందని గమనించాలి. ఇటీవలి కాలంలో గ్లోబల్ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. అంతర్జాతీయ భౌగోళిక ఉద్రిక్తతలు బంగారం ధరలను ప్రభావం చేస్తాయి. ఈ క్రమంలో దేశీయంగా బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# యూఏఎన్‌లో పేరు తప్పుగా ఉందా?

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఈపీఎఫ్ఓ యూఏఎన్‌లో మీ పేరు తప్పుగా పడిందా? పేరు స్పెల్లింగ్‌లో అదనపు అక్షరాలు ఉన్నాయా? మీ పేరును సరి చేసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. మీ వద్ద ఈ 3 డాక్యుమెంట్లు ఉంటే ఈజీగానే మార్చుకోవ్వచు. తాజాగా ఈపీఎఫ్ఓ కీలక ప్రకటన చేసింది. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి.

మీకు పీఎఫ్ ఖాతా ఉందా? ప్రతి నెలా ఈపీఎఫ్ అకౌంట్‌కి చందా జమ చేస్తున్నారా? అయితే మీ పీఎఫ్ అకౌంట్ యూనివర్సల్ అకౌంట్ నంబర్‌లో ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలి. లేదంటే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తుతాయి. మరి మీ యూఏఎన్‌లో పేరు తప్పుగా పడితే ఏం చేయాలో తెలుసుకోండి. అందుకు మీరు ఆందోళన చెందాల్సిన పని లేదు. తాజాగా ఈపీఎఫ్ఓ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కీలక ప్రకటన చేసింది. యూఏఎన్‌లో పేరుతో పాటు తదితర మార్పులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. అందుకు కొన్ని డాక్యుమెంట్లను సూచించింది. అందులో ఏ మూడు డాక్యుమెంట్లు అందుబాటులో ఉన్నా ఈజీగా మార్చుకోవచ్చని తెలిపింది. మరి ఆ వివరాలు తెలుసుకుందాం.

యూఏఎన్ అకౌంట్ పేరులో రెండు అక్షరాల కన్నా ఎక్కువగా మార్పులు ఉన్నా, రెండు అక్షరాలు తక్కువగా మార్పులు ఉన్నా, లేక పేరును పొడిగించాలనుకున్నా మారుతుందని ఈపీఎఫ్ఓ ఎక్స్ వేదికగా తెలిపింది. 'మీ యూఏఎన్‌లో పేరు తప్పుగా ఉందా? దానిని ఎలా సరిచేసుకోవాలో ఇక్కడ తెలుసుకోండి. పేరులో ఫొనెటిక్ ఎర్రర్స్ లేదా పూర్తి పేరు పొడిగింపు వంటి ప్రధాన మార్పులు చేసుకునేందుకు కనీసం మూడు డాక్యుమెంట్లు తప్పనిసరిగా సమర్పించాలి. యూనిఫైడ్ మెంబర్ పోర్టల్ ద్వారా మీరు ఆన్‌లైన్‌లోనే ఈ పని పూర్తి చేయవచ్చు.' అని ఈపీఎఫ్ఓ పేర్కొంది. కావాల్సిన డాక్యుమెంట్లను సూచించింది.

ఆధార్ (తప్పనిసరిగా ఉండాలి)

పాస్‌పోర్ట్, డెత్ సర్టిఫికెట్, బర్త్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర, రాష్ట్ర, యూటీ ప్రభుత్వాలు, బ్యాంకులు, పీఎస్‌యూ సంస్థలు జారీ చేసిన ఫోటో ఐడీ కార్డులు

ఫోటో, స్టాంప్ కలిగిన బ్యాంక్ పాస్ బుక్, పాన్ కార్డ్ లేదా ఇ-పాన్, రేషన్, పీడీఎస్ ఫోటో కార్డ్, ఓటర్ ఐడీ కార్డ్

పెన్షనర్ ఫోటో కార్డ్ లేదా ఫ్రీడమ్ ఫైటర్ ఫోటో కార్డ్

సీజీహెచ్ఎస్, ఈసీహెచ్ఎస్, మెడి క్లెయిమ్ కార్డులు

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సర్టిఫికెట్లు

పూర్తి పేరు మార్పు లేదా ఫస్ట్ నేమ్ మార్చుకునే పీఎఫ్ ఖాతాదారులు కచ్చితంగా కొత్త పేరుతో జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్, దాని అనుబంధ డాక్యుమెంట్లు ఇవ్వాలి.

వాలిడ్ వీసా... ఫోటోతో ఉన్న ఫ్రీడమ్ ఫైటర్ కార్డ్

ఇతర విదేశీ జాతీయుల విషయంలో పాస్‌పోర్ట్, చెల్లుబాటు అయ్యే వీసా ఉండాలి భారత ప్రభుత్వం జారీ చేసే పర్సన్ ఆఫ్ ఇండియన్ ఒరిజిన్ కార్డ్, ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా టిబెటన్ శరణార్థి కార్డ్...

పైన పేర్కొన్న డాక్యుమెంట్లలో ఆధార్ కార్డ్ తప్పనిసరిగా ఇవ్వాలి. మిగిలిన వాటిల్లో ఏ రెండు కార్డులు సమర్పించినా సరిపోతుంది. యూఏఎన్‌లో పేరు తప్పుగా పడినా, పూర్తిగా మార్చుకోవాలనుకుంటున్న వారికి ఇది ఒక మంచి అవకాశంగా చెప్పవచ్చు.

# 4 ఏళ్లు ఏ ఫీజు కట్టక్కర్లేదు.. సూపర్ బెనిఫిట్స్!

మీరు మంచి క్రెడిట్ కార్డు తీసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. ఎస్‌బీఐ కార్డ్ ఉన్నతి పేరుతో ఉచితంగా కార్డ్ అందిస్తోంది. నాలుగేళ్ల వరకు ఏ ఛార్జీలు లేకుండా ఉచితంగా సేవలందిస్తోంది. ఇందులో సూపర్ బెనిఫిట్స్ ఉన్నాయి. మరి ఈ కార్డు గురించి ఇప్పుడే తెలుసుకోండి. ఇటివలి కాలంలో క్రెడిట్ కార్డులు విరివిగా వాడేస్తున్నారు. డెబిట్ కార్డులను మించి ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయంటే ఏ స్థాయిలో క్రెడిట్ కార్డుల వినియోగం పెరిగిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే క్రెడిట్ కార్డు తీసుకోవాలంటే జాయినింగ్ ఫీజు, వార్షిక ఫీజు అంటూ ఛార్జీలు ఉంటాయి. తీసుకున్న కార్డును వినియోగించినా లేకపోయినా ఈ ఛార్జీలు చెల్లించాల్సిందే. అయితే కొన్ని సంస్థలు ఛార్జీలు మాఫీ చేస్తూ క్రెడిట్ కార్డులను ఇస్తుంటాయి. తాజాగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ ఎస్‌బీఐ కార్డు ఉన్నతి పేరుతో సరికొత్త క్రెడిట్ కార్డును అందిస్తోంది. ఈ కార్డుపై పలు ఆఫర్లు ఇస్తోంది.




**నాలుగేళ్ల పాటు ఎలాంటి వార్షిక రుసుములు లేకుండా ఉచితంగా ఉన్నతి కార్డును అందిస్తోంది ఎస్‌బీఐ. ఈ ఆఫర్ నాలుగేళ్లే ఉంటుంది. ఈ కార్డు తీసుకుంటే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం ఛార్జీలు కట్టాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. 5వ ఏడాది నుంచి వార్షిక రుసుము రూ.499గా ఉంటుంది. తొలి నాలుగేళ్లు జాయినింగ్ ఫీ, వార్షిక ఛార్జీలు లేకుండా ఫ్రీగా వాడుకోవచ్చు. అలాగే ఈ కార్డు ద్వారా వివిధ రివార్డ్ పాయింట్లు, మైల్ స్టోన్ రివార్డ్స్, ఫ్యూయల్ సర్ ఛార్జీ మినహాయింపులు పొందవచ్చు.**

నాలుగేళ్ల పాటు ఎలాంటి వార్షిక రుసుములు లేకుండా ఉచితంగా ఉన్నతి కార్డును అందిస్తోంది ఎస్‌బీఐ. ఈ ఆఫర్ నాలుగేళ్లే ఉంటుంది. ఈ కార్డు తీసుకుంటే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. నాలుగేళ్ల తర్వాత మాత్రం ఛార్జీలు కట్టాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. 5వ ఏడాది నుంచి వార్షిక రుసుము రూ.499గా ఉంటుంది. తొలి నాలుగేళ్లు జాయినింగ్ ఫీ, వార్షిక ఛార్జీలు లేకుండా ఫ్రీగా వాడుకోవచ్చు. అలాగే ఈ కార్డు ద్వారా వివిధ రివార్డ్ పాయింట్లు, మైల్ స్టోన్ రివార్డ్స్, ఫ్యూయల్ సర్ ఛార్జీ మినహాయింపులు పొందవచ్చు.

ప్రతి రూ.100 ఖర్చుపై ఒక రివార్డ్ పాయింట్ వస్తుంది. అయితే, క్యాష్ అడ్వాన్స్, బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్, ఫ్లెక్సీ పే, ఫ్యూయల్ ట్రాన్సాక్షన్లపై రివార్డ్ పాయింట్లు రావని గుర్తుంచుకోవాలి. ఇక వార్షిక చెల్లింపులు రూ.50 వేలు ఆపైన ఉంటే రూ.500 క్యాష్ బ్యాక్ వస్తుంది. అలాగే కార్డు ద్వారా రూ.500 నుంచి రూ.3 వేల వరకు ఇంధనం కొనుగోలు చేస్తే 1 శాతం సర్ ఛార్జ్ మినహాయింపు లభిస్తుంది. ఎస్‌బీఐ బ్యాంకులో రూ.25 వేలు ఆపైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసిన వారు ఈ కార్డును సులభంగా పొందవచ్చు.

భారత్‌లో 3.25 లక్షలు, ప్రపంచ వ్యాప్తంగా 2.4 కోట్లకుపైగా ఔట్లెట్లలో ఈ ఉన్నతి క్రెడిట్ కార్డును వినియోగించుకోవచ్చని ఎస్‌బీఐ కార్డు తెలిపింది. వీసా లేదా మాస్టర్ కార్డు ఆమోదించే ఏ ఔట్ లెట్‌లోనైనా కార్డు చెల్లుబాటు అవుతుందని పేర్కొంది. ఈ కార్డుపై మీ కుటుంబ సభ్యులకు సైతం యాడ్ ఆన్ కార్డు పొందవచ్చు. మీ కార్డు చెల్లింపులను ఈఎంఐలుగానూ మార్చుకోవచ్చు. దీంతో బోలెడంత ఆదా చేసుకోవచ్చు. ఈ కార్డు ఉపయోగించి రూ2500 ఆపైన ఎక్కువ ధరతో ఏదైనా వస్తువు కొంటే 30 రోజుల్లోపు ఫ్లెక్సీ పే ద్వారా మార్చుకోవచ్చు.

# మద్యపానంతో క్యాన్సర్ ముప్పు

సిగరెట్, పొగాకు క్యాన్సర్‌కు కారణమవుతాయనే అవగాహన చాలామందికి ఉంది. అయితే, మద్యం విషయంలో మాత్రం భిన్నమైన మాటలు వినిపిస్తుంటాయి. రోజూ కొంత మోతాదులో మద్యపానం సురక్షితమేనని, రెడ్ వైన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే రకరకాల ప్రచారాలు ఉన్నాయి. ఈ ప్రచారాలను అమెరికా సర్జన్ జనరల్ తాజా నివేదిక కొట్టిపారేసింది.

అమెరికా సర్జన్ జనరల్ నివేదికలో వెల్లడి

న్యూయార్క్, జనవరి 4: సిగరెట్, పొగాకు క్యాన్సర్‌కు కారణమవుతాయనే అవగాహన చాలామందికి ఉంది. అయితే, మద్యం విషయంలో మాత్రం భిన్నమైన మాటలు వినిపిస్తుంటాయి. రోజూ కొంత మోతాదులో మద్యపానం సురక్షితమేనని, రెడ్ వైన్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే రకరకాల ప్రచారాలు ఉన్నాయి. ఈ ప్రచారాలను అమెరికా సర్జన్ జనరల్ తాజా నివేదిక కొట్టిపారేసింది.

మద్యపానంలో సురక్షిత మోతాదు అనేదేమీ ఉండదని, ఎంత తాగినా ఆరోగ్యానికి నష్టం తప్పదని స్పష్టం చేసింది. పొగాకు లాగానే మద్యపానం కూడా క్యాన్సర్‌కు కారణమవుతుందని స్పష్టం చేసింది. మద్యపానంతో క్యాన్సర్ ముప్పుపై శుక్రవారం అమెరికా సర్జన్ జనరల్ డాక్టర్ వివేక్ మూర్తి ఒక నివేదికను విడుదల చేశారు. అమెరికాలో వైద్యపరంగా సర్జన్ జనరల్ హోదా కీలకమైనది. దేశాధ్యక్షుడు స్వయంగా నియమించే సర్జన్ జనరల్.. దేశ ప్రజలకు అవసరమైన ఆరోగ్య మార్గదర్శకాలను జారీ చేస్తారు.

2014 నుంచి అమెరికన్ క్యాన్సర్ సొసైటీతో పాటు వివిధ సంస్థలు క్యాన్సర్‌పై చేసిన అధ్యయనాల ఆధారంగా అమెరికా సర్జన్ జనరల్ ఈ నివేదికను విడుదల చేశారు. మద్యపానం వల్ల రొమ్ము, కొలొరెక్టల్(పెద్ద పేగు), అన్నవాహిక, కాలేయ, నోటి, గొంతు, స్వరపేటిక క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొన్నది. ధూమపానం వల్ల 19 శాతం క్యాన్సర్ కేసులు, 29 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని, అధిక శరీర బరువు వల్ల 7.8 శాతం క్యాన్సర్ కేసులు, 6.5 శాతం క్యాన్సర్ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపింది. ఈ రెండింటి తర్వాతి స్థానంలో మద్యపానం ఉందని, 5.6 క్యాన్సర్ కేసులకు, 4 శాతం క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమని వెల్లడించింది. యూవీ రేడియేషన్ కంటే మద్యం వల్లే క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నట్టు తెలిపింది.

మహిళలకు ఎక్కువ ముప్పు

అమెరికాలో ఏటా లక్ష క్యాన్సర్ కేసులకు, 20 వేల క్యాన్సర్ మరణాలకు మద్యపానమే కారణమవుతున్నదని ఈ నివేదిక వెల్లడించింది. మద్యపానం చేసే మహిళలకు క్యాన్సర్ ముప్పు ఎక్కువగా ఉంటుందని ఈ నివేదిక పేర్కొన్నది. బ్రెస్ట్ క్యాన్సర్ కేసుల్లో దాదాపు 17 శాతం వాటికి మద్యపానం కారణం కావొచ్చని తెలిపింది. మహిళలు వారానికి కేవలం రెండు డ్రింక్స్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ముప్పు పురుషుల కంటే వారిలో ఎక్కువగా ఉంటున్నదని వెల్లడించింది.

# జెఫ్ బెజోస్ విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారుల సోదాలు

ప్రముఖ వ్యాపారవేత్త, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన 500 మిలియన్ డాలర్ల విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జెఫ్ బెజోస్ విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారుల సోదాలు ప్రముఖ వ్యాపారవేత్త, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన 500 మిలియన్ డాలర్ల విలాసవంతమైన నౌకలో కస్టమ్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బెజోస్‌కు కాబోయే భార్య లారెన్ శాంచెజ్ షిప్‌లోనే ఉన్నట్లు తెలిసింది. సోదాలు జరుగుతున్నప్పుడు ఆమె ఎంతో రిలాక్స్‌డ్‌గా సన్ బాతింగ్‌ను ఎంజాయ్ చేసినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. దాదాపు మూడు గంటల పాటు సోదాలు జరిగినట్లు సమాచారం.



న్యూఇయర్ వేడుకల కోసం సెలబ్రిటీలందరూ సేదతీరే సెయింట్ బార్ట్స్ వద్ద షిప్ ఉండగా.. అధికారులు సాధారణ తనిఖీలు చేపట్టినట్లు మీడియా కథనాలు వెల్లడించాయి.

కాగా, లారెన్ శాంచెజ్, జెఫ్ బెజోస్ త్వరలో పెళ్లి చేసుకోబోతున్న విషయం తెలిసిందే. వీరిద్దరూ 2018 నుంచి డేటింగ్ లో ఉన్నారు. జెఫ్ బెజోస్ తన మొదటి భార్య మెకెంజీ స్కాట్‌తో 25 ఏళ్ల వైవాహిక జీవితానికి స్వస్తి పలుకుతూ 2019లో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం బెజోస్-లారెన్ తమ ప్రేమ వ్యవహారాన్ని బయటపెట్టారు. ఈ క్రమంలో గతేడాది వీరు ఎంగేజ్మెంట్ కూడా చేసుకున్నారు. ఎంగేజ్మెంట్ సందర్భంగా బెజోస్ తనకు కాబోయే భార్యకు 2.5 మిలియన్ డాలర్ల విలువ చేసే రింగ్‌ను బహుమతిగా ఇచ్చినట్లు తెలిసింది. అంతేకాదు ప్రియురాలి కోసం ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. అమెరికా ఫ్లోరిడాలోని 'ఇండియన్ క్రీక్' ఐలాండ్‌లో 68 మిలియన్ డాలర్ల (రూ.560 కోట్లు) త్రీ బెడ్ రూమ్ మాన్షన్‌ను కొనుగోలు చేసినట్లు ఇటీవలే అంతర్జాతీయ మీడియా పేర్కొంది.



# శిక్ష పడ్డ అధ్యక్షుడిగా వైట్‌హౌస్‌లోకి..

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హవాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు.

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్ట్ ట్రంప్ పోర్న్ స్టార్ హష్ మనీ కేసులో శిక్ష ఖరారైనప్పటికీ శ్వేత సౌధంలో అడుగుపెడుతున్న తొలి నేతగా ప్రతికూల రికార్డ్ సృష్టించనున్నారు. పోర్న్ స్టార్‌కు హష్ మనీ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ట్రంప్‌నకు శిక్ష విధిస్తానంటూ న్యూయార్క్ న్యాయమూర్తి హవాన్ మర్చన్ శుక్రవారం ఆదేశాలు ఇచ్చారు.

అయితే ఆయన శిక్ష అనుభవించాల్సిన అవసరం లేదంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ నెల 20న ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనుండగా, 10వ తేదీన ఆయనకు శిక్ష విధిస్తామని మర్చన్ ఆదేశాలు ఇచ్చారు. అయితే ఆయన జైలు శిక్ష అనుభవించకుండా, జరిమానా చెల్లించకుండా అన్ కండిషనల్ డిశ్చార్జ్‌ను అమలు చేస్తామని జడ్జి తెలిపారు. శృంగార తార స్మార్టీ డానియల్స్‌తో ట్రంప్ గతంలో ఏకాంతంగా గడిపారని ఆరోపణలు వచ్చాయి. 2016 ఎన్నికల్లో ఆమె దీనిపై నోరు విప్పకుండా ఉండేందుకు ట్రంప్ ఆమెకు 1.30 లక్షల డాలర్ల హష్‌మనీని ఇచ్చారన్నది ఆరోపణ.

# హెచ్ఎంపీవీ వైరస్ కలకలం

చైనాలో మరో వైరస్ విజృంభిస్తున్నది. హ్యూమన్ మెటాన్యూమోవైరస్ కేసులు పెరుగుతున్నాయి. బాధితులతో దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. చైనాలో మరో వైరస్ విజృంభిస్తున్నది. హ్యూమన్ మెటాన్యూమోవైరస్ కేసులు పెరుగుతున్నాయి. బాధితుల తో దవాఖానలు కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంది. దీంతో కొవిడ్-19 తర్వాత హెచ్ఎంపీవీ రూపం లో మరో ఆరోగ్య సంక్షోభం మొదలవబోతున్నదా అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



# సైనిక వాహనం బోల్తా నలుగురు జవాన్ల మృతి



జమ్ము కశ్మీర్‌లోని బండీపురా జిల్లాలో శనివారం అదుపు తప్పిన సైనిక ట్రక్ కొండపై నుంచి దొర్లిపడడంతో నలుగురు జవాన్లు మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. సదర్ కూట్ పయన్ సమీపంలో మలుపు వద్ద ఈ ప్రమాదం జరిగింది. జమ్ము కశ్మీర్‌లోని బండీపురా జిల్లాలో శనివారం అదుపు తప్పిన సైనిక ట్రక్ కొండపై నుంచి దొర్లిపడడంతో నలుగురు జవాన్లు మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు.సదర్ కూట్ పయన్ సమీపంలో మలుపు వద్ద ఈ ప్రమాదం జరిగింది. కాగా, డిసెంబర్ 24న పూంచ్ జిల్లాలో ఓ సైనిక వాహనం 350 అడుగుల లోతైన లోయలో దొర్లిపడిన ప్రమాదంలో ఐదుగురు సైనికులు మరణించగా మరో ఐదుగురు గాయపడిన విషయం తెలిసిందే.

# ప్రపంచ అత్యంత వృద్ధ మహిళ మృతి

ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలైన 116 ఏండ్ల జపాన్ మహిళ టోమికో ఇతోకా మృతి చెందినట్టు శనివారం అధికారులు ప్రకటించారు. ఆషియాలో నివసించే టోమికోకు నలుగురు పిల్లలు, ఐదుగురు మనవలు ఉన్నారు.



ప్రపంచ అత్యంత వృద్ధ మహిళ మృతి

టోక్యో, జనవరి 4: ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలైన 116 ఏండ్ల జపాన్ మహిళ టోమికో ఇతోకా మృతి చెందినట్టు శనివారం అధికారులు ప్రకటించారు. ఆషియాలో నివసించే టోమికోకు నలుగురు పిల్లలు, ఐదుగురు మనవలు ఉన్నారు. డిసెంబర్ 29న ఆమె ఒక నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందుతూ మరణించారని ఆ నగర మేయర్ తెలిపారు.

స్పెయిన్‌కు చెందిన 117 ఏండ్ల బ్రన్యాస్ మోరియా గత ఏడాది ఆగస్టులో మరణించిన తర్వాత ప్రపంచంలో జీవించి ఉన్న అత్యంత వృద్ధ మహిళగా టోమికో నిలిచింది. కాగా, 12.4 కోట్ల జనాభా ఉన్న జపాన్‌లో మూడో వంతు 65 అంత కన్నా ఎక్కువ వయసున్న వృద్ధులు. సెప్టెంబర్‌లో వెల్లడైన గణాంకాల ప్రకారం ఆ దేశంలో 95 వేల మంది 100 లేదా అంతకన్నా ఎక్కువ వయసు ఉన్న వారుండగా, వారిలో 88 శాతం మహిళలు.

# ఉదయాన్నే అస్సలు మంచిది కాదు..



మన మార్నింగ్ ఎంత హెల్దీగా స్టార్ట్ అయితే, డే మొత్తం కూడా అంతే హెల్దీగా ఉంటుంది. అందుకోసం ఉదయాన్నే కొన్ని ఫుడ్స్‌ని అవాయిడ్ చేయడం మంచిది. అవేంటో తెలుసుకోండి. మనం ఉదయాన్నే హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే పనిచేయడానికి కావాల్సినంత శక్తి, పోషకాలు మనకి లభిస్తాయి. కొంతమంది కొన్ని ఫుడ్స్‌ని హెల్దీగా అనుకుంటారు. వీటిని ఉదయాన్నే తినడం అంత మంచిది కాదు. అలాంటి ఫుడ్స్, డ్రింక్స్ ఏంటో తెలుసుకోండి. బిస్కెట్స్, బ్రెడ్స్.. మరికొంతమంది బిస్కెట్స్, బ్రెడ్స్ తింటారు. ఇది కూడా మంచిది కాదు. దీని వల్ల శక్తి తగ్గుతుంది. దీని వల్ల డీహైడ్రేషన్ వస్తుంది. దీని వల్ల బిస్కెట్స్, బ్రెడ్స్ తింటే తలనొప్పి కూడా పెరుగుతుంది. దీని వల్ల ఉదయాన్నే శక్తి తగ్గడంతో పాటు అసిడిటీ సమస్యలొస్తాయి.







పాన్ కేక్.. కొంతమంది ఉదయాన్నే పాన్ కేక్స్ తింటారు. చాలా మంది పాన్ కేక్స్ తయారు చేస్తారు. ఎందుకంటే, అవి త్వరగా చేస్తాం. త్వరగానే జీర్ణమవుతాయి. వీటిని తింటే శక్తి తగ్గుతుంది. వీటిని తినగానే ఇంకా స్వీట్ క్రేవింగ్స్ పెరుగుతాయి. కాబట్టి, వీటిని తినకపోవడమే







మంచిది. కొంతమంది టీ బదులు జ్యూసెస్ తాగుతారు. ఇది కూడా మంచిది పద్ధతి కాదు. జ్యూస్ చేసేటప్పుడు అందులో పీచు తగ్గిపోతుంది. ఇది రక్తంలో చక్కెర పరిమాణాన్ని పెంచుతుంది. మీరు షుగర్ వేయకపోయినా.. దీని వల్ల బాడీలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్‌కి ఇది మంచిది కాదు. కాబట్టి, పండ్లని జ్యూస్ చేయకుండా అలానే తినాలి. ఇది కూడా ఏదైనా సాలిడ్ ఫుడ్ తీసుకున్నాక తినాలి. ఉదయాన్నే టీ తాగితే అంత మంచిది కాదు. మీరు ఉదయాన్నే టీ తాగితే పొట్టలో యాసిడ్స్ పెరుగుతాయి. ఇది బ్లడ్‌లో చక్కెర స్థాయిలను పెంచి గుండెల్లో మంటని, నొప్పి, మలబద్ధకం వంటి సమస్యల్ని తీసుకొస్తుంది. కాబట్టి, ఉదయాన్నే టీ తాగడం అంత మంచిది కాదు.

ఏం తినాలంటే.. ఇప్పటివరకూ ఏం తినకూడదో చూశాం. ఇప్పుడు ఏం తినాలంటే ఫైబర్, పోషకాలు ఎక్కువగా ఉండే ఫుడ్స్ తినాలి.

# అనాసపండుతో ఇలా ప్యాక్ వేస్తే..





అనాసపండు.. ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సీడెంట్లు, ఫైబర్ శరీర పనితీరును మెరుగుపరిచేందుకు తోడ్పడుతాయి. జీర్ణ శక్తిని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే మాంగనీసు ఎముకలకు బలాన్ని చేకూరుస్తుంది. పైనాపిల్ మన ఆరోగ్యానికే కాదు.. సౌందర్య సంరక్షణకూ సహాయపడుతుంది. అనాసపండులోని.. బ్రోమెలైన్ చర్మం వాపు, ఎరుపు, వాపు, చికాకును శాంతపరచడానికి తోడ్పడుతుంది. అనానపండు మన సౌందర్య పోషణకు ఎలా సహాయపడుతుందో, పైనాపిల్ ఫేస్ మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం. మెరిపిస్తుంది.. అనాసలో ఉండే విటమిన్ సి మరియు అమైనో యాసిడ్స్ చర్మంలో కొలాజెన్ ఎక్కువగా ఉత్పత్తయ్యేలా చేసి తద్వారా చర్మం బిగుతుగా, పటుత్వం కోల్పోకుండా చేస్తాయి. అలాగే చర్మంపై పేరుకొనే మృతకణాలను తొలగించి కాంతివంతంగా మారుస్తాయి. ఇందులో ఉండే విటమిన్ సి వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడమే కాకుండా వాటి వల్ల ఏర్పడిన మచ్చలు కూడా క్రమంగా చర్మఛాయలో కలిసిపోతాయి. తేమనందిస్తుంది.. శీతాకాలం చలికారణంగా.. చర్మం త్వరగా పొడిబారుతుంది. చర్మానికి తేమనందించడానికి పైనాపిల్ ఫేస్‌మాస్క్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టీస్పూన్ల తేనె, రెండు టీస్పూన్ల ఓట్ మీల్ పౌడర్ మిక్స్ చేసి మెత్తని పేస్ట్‌లా తయారుచేయండి. ఈ మిశ్రమాన్ని మూఖానికి మాస్క్‌లా అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనిచ్చి.. తర్వత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఆ తర్వాత.. మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఓపెన్ పోర్స్ తగ్గాలంటే.. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ ప్యూరీ, రెండు టేబుల్ స్పూన్ల గట్టి పెరుగు, ఓట్ మీల్ పౌడర్ కలిపి మిక్స్ చేయండి. ఈ విశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత నీళ్లతో ముఖం శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. ఓపెన్ పోర్స్ తగ్గుతాయి. మెరిసే చర్మం కోసం.. ఒక టేబుల్ స్పూన్ పైనాపిల్ గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జు, రెండు టీస్పూన్ల జోజోబా ఆయిల్‌ను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి.. 10 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చర్మం మెరుస్తుంది.

# ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట..









స్ట్రెచ్ మార్క్స్ అనేవి కడుపుపై మాత్రమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల్లో వస్తాయి. వీటిని దూరం చేసే ఓ బెస్ట్ ఆయిల్ గురించి తెలుసుకుందాం. ఈ ఆయిల్ రాస్తే స్ట్రెచ్ మార్క్స్ తగ్గుతాయట.. ఇవి చర్మం పెద్దగా మారినప్పుడు వస్తుంటాయి. ముఖ్యంగా డెలివరీ అయిన వారు తమ మునుపటి శరీర ఆకృతికి తిరిగి వచ్చినప్పుడు వస్తాయి. మరి ఇలాంటి సమస్యకి దానిమ్మ నూనె పొగొడుతుందని నిపుణులు చెబుతున్నారు. మరి ఈ నూనెలో ఉన్న పోషకాలు ఏంటి. వీటి వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

యాంటీ ఆక్సిడెంట్స్.. దానిమ్మ గింజల నూనెలో పాలిఫెనాల్స్, ఆంథోసైనిన్స్ సహా యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఎక్కువగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని వృద్ధాప్యం, హాని కలిగించే ఫ్రీ రాడికల్స్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. దీంతో మీ చర్మంపై ఒత్తిడి కూడా తగ్గుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ఉన్న స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తాయి. కొల్లాజెన్.. కొల్లాజెన్ కూడా చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. ఈ పొమోగ్రనేట్ నూనె వాడడం వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని కనిపించేలా చేసి సాగిన గుర్తులని తగ్గిస్తుంది. కొత్త సమస్యలు రాకుండా సాయపడుతుంది.


కణ పునరుత్పత్తి.. పొమో గ్రేట్ ఆయిల్‌లో ప్యూనిక్ యాసిడ్ ఉంటుంది. ఇది ఒమేగా 5 ఫ్యాటీ యాసిడ్‌గా పనిచేస్తుంది. ఈ ఆమ్లం కణాల పునరుత్పత్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. అలాగే, ఇది కొత్త కణాల ఏర్పాటుకి సాయపడుతుంది. ఇది సాగిన గుర్తులని తగ్గిస్తుంది. అందుకోసం సమస్య ఉన్న ప్రాంతంలో ఆయిల్‌కి సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయండి.

చర్మాన్ని హైడ్రేట్.. స్కిన్ హైడ్రేటెడ్‌గా ఉంటే స్ట్రెచ్ మార్క్స్ త్వరగా తగ్గుతాయి. చర్మాన్ని హైడ్రేట్ చేయడంలో పొమోగ్రనేట్ ఆయిల్ కీ రోల్ పోషిస్తుంది. ఇది చర్మాన్ని పొడిగా మార్చదు. స్ట్రెచ్ మార్క్స్‌ని తగ్గిస్తుంది. ఎలా వాడాలి.. స్ట్రెచ్ మార్క్స్‌పై పొమోగ్రనేట్ ఆయిల్‌ని 4, 6 చుక్కల నూనె వేయాలి. తర్వాత సర్కిల్ మోషన్‌లో మసాజ్ చేయాలి. దీనిని రోజుకి రెండు సార్లు మసాజ్ చేయండి. దీంతో పాటు సమాన పరిమాణంలో రోజ్ జోజోబా ఆయిల్ కూడా కలపొచ్చు. ఈ మిశ్రమాన్ని స్ట్రెచ్ మార్క్స్ ప్లేస్‌లో అప్లై చేసి రాస్తే సమస్య త్వరగా తగ్గిస్తుంది.

# ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే..



తోటకూర గింజలు మన డైట్ చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం. ఈ గింజలను ఆహారంగా తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉండటమే కాదు, క్యాన్సర్‌కు కూడా చెక్ పడుతుంది..! తోటకూర ఆకుకూరల్లో రాణి. తోటకూరలో రక్తహీనతను దూరంలో చేసే ఐరన్, ఎముకలను దృఢంగా మార్చే, కండరాల అభివృద్ధికి సహాయపడే పొటాషియం, జింక్, కంటి ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్ ఏ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వారానికి ఒకసారైనా తోటకూరను మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. తోటకూరే కాదు... తోటకూర గింజల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. తోటకూర



గింజలను అమరాంత్ సీడ్స్ అని కూడా పిలుస్తుంటారు. వీటిని చాలా చోట్ల.. అన్నంలానూ తింటూ ఉంటారు. ముఖ్యంగా అమెరికా, మెక్సికోలో ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. తోటకూర గింజల్లో.. విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, మాంగనీస్, సెలీనియం, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రొటీన్ రిచ్ ఫుడ్స్... తోటకూర గింజల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది జంతు ప్రొటీన్‌లా క్వాలిటీగా ఉంటుంది. ఎదిగే పిల్లలకు ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్ కణజాలాలను నిర్మించడానికి, మరరమ్మత్తు చేయడానికి, ఎంజైమ్‌లు, హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. కండర వ్యవస్థను దృఢంగా ఉంచడంలో ప్రొటీన్ల పాత్ర పోషిస్తుంది. ఎముకలు, కండరాలు, చర్మం, రక్తం పెరుగుదలకు ప్రొటీన్ అవసరం. శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు, రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకూ ప్రొటీన్ తోడ్పడుతుంది. అమరాంత్ సీడ్స్ గ్లూటెన్ ఫ్రీ. గ్రూటెన్ అలెర్జీ ఉన్నవారు దీన్ని ఆహారంగా తీసుకోవచ్చు.

గట్ ఆరోగ్యానికి మంచిది.. తోటకూర ఆకులు, గింజల్లోనూ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది, పేగుల కదలికలు సక్రమంగా జరిగేలా చూసుకుంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడేవారు తోటకూర గింజలు ఆహారంగా తీసుకుంటే త్వరగా తగ్గుతుంది.

గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.. తోటకూర గింజల్లో.. విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. తోటకూర గింజల్లో.. స్టెరాల్స్, ఫైటోస్టెరాల్స్ ఉంటాయి. ఇవి రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. వీటిలోని హై పొటాషియం కంటెంట్ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి, హైపర్‌టెన్షన్‌ను నియంత్రిస్తాయి.



యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి.. తోటకూర గింజల్లో యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని మంటను తగ్గిస్తాయి. శరీరంలో దీర్ఘకాలిక మంట కారణంగా.. గుండె సమస్యలు, స్ట్రోక్, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయి. తోటకూర గింజలు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఈ అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.



క్యాన్సర్ ముప్పు తగ్గిస్తుంది.. తోట కూర గింజల్లోని పెప్టైడ్‌లకు యాంటీఇన్ఫ్లమేషన్ గుణాలు ఉంటాయి. ఇవి క్యాన్సర్ నుంచి రక్షిస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నారు. తోటకూర గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. శరీర కణాలను ఫ్రీరాడికల్స్ నుంచి రక్షిస్తాయి.

# పిల్లల జుట్టు తెల్లబడిందా..?







వయస్సు పైబడిన తర్వాత.. జుట్టు తెల్లబడటం సర్వసాధారణమే. కానీ, ఈ రోజుల్లో స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు కూడా జుట్టు రాలడం, జుట్టు నెరవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. చిన్నతనంలోనే జుట్టు తెల్లబడటం చిన్న విషయం కాదు. పోషకలోపం కారణంగానూ ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉంది. జుట్టు మొదళ్లలో ఉండే.. మెలనోసైట్స్ పనితీరు మందగించినా జుట్టు తెల్లబడుతుంది. వంశపారంపర్యంగా పిల్లలకు తెల్ల జుట్టు వచ్చే అవకాశం ఉంది. పిల్లలు విటమిన్ బి12 లోపం, థైరాయిడ్, ఒత్తిడి,అనీమియా వంటి అరోగ్య సమస్యలతో బాధపడుతుంటే.. తెల్లవెంట్రుకలు వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో తెల్లజుట్టు సమస్యను దూరం చేయడానికి.. ప్రముఖ డాక్టర్ దీక్షా భావ్‌సర్ సావలియా, కొన్ని ఆయుర్వేద చిట్కాలను మనతో పంచుకున్నారు.





ఉసిరి.. ఉసిరి.. విటమిన్ సి స్టోర్ హౌస్, దీనిలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. మీ పిల్లల జుట్టు తెల్లబడితే.. ఉసిరి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. వారి ఆహారంలో ఉసిరి చేర్చండి. తాజా ఉసిరికాయలు, పులియబెట్టిన ఉసిరి రోజూ ఇవ్వండి. మూడు గ్రాముల ఉసిరి పొడిని అర చెంచా నెయ్యిలో మిక్స్ చేసి ఇవ్వండి. గోరువెచ్చని నీళ్లలో ఉసిరి రసం వేసి ఇవ్వండి. మిఠాయి రూపంలో ఉసిరి ఇవ్వండి.మీ పిల్లల హెయిర్ ఆయిల్‌లో ఉసిరి ముక్కలు యాడ్ చేయండి. నల్ల నువ్వులు.. నల్ల నువ్వులు మెలనిన్ ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది మెలనోసైట్ పనితీరును మెరుగుపరుస్తుంది. మీ పిల్లల డైట్‌లో నువ్వుల లడ్డూ ఇవ్వండి. నువ్వులలో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది తలలో రక్తప్రసరణను మెరుగురపరచి, జుట్టు నెరిసిపోకుండా చేస్తుంది.



ఎండు ద్రాక్ష.. ఎండు ద్రాక్షలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిలో విటమిన్ సి కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి ఐరన్ శోషణకు సహాయపడుతుంది. జుట్టుకు సరైన పోషణను అందిస్తుంది. హెయిర్ ఫాల్, నెరిసిన జుట్టు సమస్యకు చెక్ పెట్టడానికి ఎండుద్రాక్ష సహాయపడుతుంది. ప్రతి రోజూ ఉదయం 5 నానబెట్టిన ఎండుద్రాక్షను మీ పిల్లలకు ఇవ్వండి. కరివేపాకు.. కరివేపాకులో విటమిన్ ఎ, బి, సి, బి12 ఉంటాయి. ఇవే కాకుండా, కరివేపాకులో ఐరన్, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. కరివేపాకులోని పోషకాలు హెయిర్ ఫాల్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, జుట్టు నెరిసిపోకుండా కాపాడుతుంది, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. ఆవు నెయ్యి.. పిల్లల రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, హెయిర్ గ్రోత్ ప్రోత్సహించడానికి, తెల్లజుట్టుకు చెక్ పెట్టడానికి.. ఆవు నెయ్యి సహాయపడుతుంది. మీ పిల్లల డైట్‌లో ఆవు నెయ్యి.. చేర్చండి. ఇది మీ చిన్నారుల్లో జీర్ణశక్తిని, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది.

# మార్పులు చేస్తే.. షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది..



మీ ఆహారంలో ఈ చిన్న మార్పులు చేస్తే.. షుగర్ ఎప్పుడూ కంట్రోల్‌లో ఉంటుంది..! డయాబెటిస్ ఒక్కసారి వస్తే.. జీవితాంతం దానితో సహజీవం చేయాల్సింది. మధుమేహాన్ని కంట్రోల్‌లో ఉంచుకోవడం తప్పించి పూర్తిగా తగ్గించలేం. దీర్ఘకాలం పాటు బ్లడ్ షుగర్స్ కంట్రోల్‌లో లేకపోతే.. కిడ్నీలు దెబ్బతినడం, చూపు పోవటం, నాడులు దెబ్బతినటం, పాదాల మీద పుండ్లు పడటం వంటి తీవ్ర దుష్ప్రభావాలకు దారితీస్తుంది. క్రమం తప్పకుండా మందులు వేసుకోవటం, వ్యాయామం చేయటం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం, బరువును అదుపులో ఉంచుకోవటం ద్వారా వీటి బారినపడకుండా కాపాడుకోవచ్చు. షుగర్ పేషెంట్స్ ముఖ్యంగా వారి ఆహారంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. మీ ఆహారంలో రక్తంలో చక్కెర స్థాయిలు క్రంట్రోల్ ఉంచేవాటినే ఎంచుకోవాల్సి ఉంటుంది. మీ డైట్ చిన్న మార్పులు చేసుకుంటే.. పెద్ద వ్యత్యాసాలే కలిగిస్తాయి. మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచే ఆ మార్పులు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.



మనం వంట చేసే విధానం.. ఆహారంలోని పోషక విలువలను మారుస్తుంది. మీ షుగర్ పేషెంట్ అయితే.. వేయించిన ఆహారానికి బదులుగా, ఉడకబెట్టిన ఫుడ్స్ తినడానికే ప్రాధాన్యం ఇవ్వండి. ఆహారం వేయిస్తే.. దాన్నిలో పోషక విలువలు తగ్గుతాయి, క్యాలరీలు కూడా పెరుగుతాయి. షుగర్ పేషెంట్స్ పోషకాలు సమృద్ధిగా ఉండే, క్యాలరీలు తక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫ్రూట్ జ్యూస్‌కు బదులు.. పండ్లు తినండి..



షుగర్ పేషెంట్స్ పండ్లు తినకూడదనే అపోహ చాలామందికి ఉంటుంది. అయితే, దయాబెటిక్స్ మితంగా పండ్లు తీసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండే పండ్లు ఎంచుకొని తినాలని అంటున్నారు. విటమిన్ సి సమృద్ధిగా ఉండే.. పండ్లు బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాదు, కొందరు పండ్లు తినడానికి బదులు.. ఫ్రూట్ జ్యూస్‌లు తాగడానికే ఇష్టపడుతుంటారు. పండ్ల రసాలలో ఫైబర్ ఉండదు. అలాగే, ఒక గ్లాసు ఫ్రూట్ జ్యూస్ చేయడానికి ఎక్కువ పండ్లు అవసరపడతాయి. దీంతో షుగర్ ఇన్‌టేక్ పెరుగుతుంది. షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. పండ్లు తినడమే బెస్ట్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు.





కుక్కీలు, చిప్స్ బదులు స్నాక్స్‌గా నట్స్.. చాలామంది స్నాక్స్ టైమ్‌లో కుక్కీస్, చిప్స్ తినడానికి ఇష్టపడుతుంటారు. అయితే, వీటిలో చక్కెర, క్యాలరీలు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ పేషెంట్స్‌కు హాని చేస్తాయి. మీరు స్నాక్స్ టైమ్‌లో కుక్కీలు, ఫ్రైడ్ ఫుడ్స్‌కు బదులు.. నట్స్ తీసుకోండి. నట్స్, విత్తనాల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. మీ స్నాక్స్ టైమ్‌లో బాదం, వాల్‌నట్, వేరుశెనగ, పిస్తా వంటి నట్స్ తీసుకోండి. శుద్ధి చేసిన ధాన్యాల కంటే తృణధాన్యాలు మంచివి.. తృణధాన్యాలు షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తాయి. మధుమేహం ఉన్నవారు.. తృణధాన్యాలు తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్‌లో ఉండటంతో పాటు గుండె సమస్యల ముప్పు కూడా తగుతుందని పరిశోధనలు పేర్కొన్నాయి. మీ ఆహారంలో వైట్ రైస్, మైదాకు బదులుగా బ్రౌన్ రౌస్, ఓట్స్, హెూల్ వీట్, మిల్లెట్స్ వంటివి తీసుకోండి. ఇవి మీ బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతాయి.



# తరుణ్‌కు హిట్ ఇచ్చిన నువ్వులేక నేను లేను..

2002లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అందమైన కుటుంభ ప్రేమకథ చిత్రం 'నువ్వు లేక నేను లేను'. హీరో తరుణ్ కు మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా ఇది. కానీ ఈ సినిమాలో అసలు మొదటగా మహేశ్ బాబు తో చేయాలనుకున్న విషయం ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ సినిమాకి దర్శకత్వం వహించిన కాశీ విశ్వనాథ్ ఒక ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయం వెల్లడించారు.. సినిమా స్క్రిప్ట్ రెడీ అయిన తర్వాత, నిర్మాత సురేష్ బాబు ఈ కథను మహేశ్ బాబుతో చేద్దామా? అని అడిగారు. దానికి కాశీ విశ్వనాథ్ స్పందిస్తూ – 'మహేశ్ తో సినిమా అంటే ఇంకా ఆలస్యం అవుతుంది. ఆయన డేట్స్ కోసం పెద్ద లైన్ ఉంటుంది. ఇప్పటికే నాకు ఆలస్యమైంది. ఇదే తరుణ్‌కు బాగా సరిపోతుందని చెప్పారు. అలా చివరికి మహేశ్ బాబు అవకాశాన్ని వదిలివేయడంతో తరుణ్ ఛాన్స్ దక్కించుకున్నాడు. ఈ చిత్రం విడుదలై మంచి విజయాన్ని సాధించడంతో పాటు–, ఆయన కెరీర్‌కు మరో మైలురాయిగా నిలిచింది' అని తెలిపారు.. ఒక కథ, ఒక నిర్ణయం.. నటుడి భవిష్యత్తునే మార్చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనం.



# వార్నర్‌కు బాహుబలి కిరీటం

డేవిడ్ వార్నర్.. క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. తెలుగు సినిమా పాటలకు తనదైన ÷–టసైల్‌లో డ్యాన్స్ వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు. ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి'. ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నానని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు. రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.




# విజయవాడ వేదికగా 10న
# వార్-2 ప్రీరిలీజ్ వేడుక




యంగ్ టైగర్ ఎన్టీఆర్ భారీ మల్టీస్టారర్ వార్ 2. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో కలిసి నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, గ్లిమ్స్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేశాయి. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తుండగా అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఏడాది ఆగస్టు 14 న ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. రిలీజ్ కు గట్టిగా రెండు వారాలు ఉంది. ఇద్దరు బడా స్టార్స్ ఉన్న సినిమాకు ప్రస్తుతం ఉన్నబజ్ సరిపోదు. అందుకే తెలుగు హక్కులు దక్కించుకున్న నిర్మాత కమ్ డిస్ట్రిబ్యూటర్ వార్ 2 కోసం భారీ ఎ÷–లానింగ్ రెడీ చేస్తున్నాడు. అందులో భాగంగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు రంగం సిద్ధం చేస్తున్నాడు. కానీ ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ తో సెన్సేషన్ క్రియేట్ చేయాలనీ నాగవంశీ వ్యూహ రచన చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో విజయవాడ లో ఆగస్టు 10న వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించనున్నారు. నిన్న, మొన్నటి వరకు కేవలం ఊహాగానాలు వినిపించగా ఇప్పుడు అక్కడే ఫిక్స్ చేసినట్టు– తెలుస్తోంది. ఈ వేడుకకు యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో పాటు– బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కూడా హాజరుబోతున్నారట.

# మహావతార్ నరసింహా అద్భుతం

చిత్ర బృందాన్ని మెచ్చుకున్న ప్రభాస్ ప్రస్తుతం భారతీయ బాక్సాఫీస్ వద్ద పురాణగాథలకు మంచి డిమాండ్ ఉంది. తెలిసిన కథే అయినా ఆసక్తికరంగా తీర్చిదిద్ది అందిస్తే ప్రేక్షకులు ఆదరిస్తున్నారని ఇటీవల పలు సినిమాలు నిరూపించాయి. ఇప్పుడు ఇదే బాటలో పయనిస్తోంది 'మహావతార్ నరసింహ', ప్రముఖ నిర్మాణసంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి వచ్చిన ఈ విజువల్ వండర్‌కు చిన్నా, పెద్దా అందరూ ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా 3డీలో సరికొత్త అనుభూతిని పంచుతోంది. తాజాగా మూవీని చూసిన అగ్ర కథానాయకుడు ప్రభాస్ చిత్ర బృందాన్ని మెచ్చుకున్నారు. పవర్‌ఫుల్ విజన్‌తో 'మహావతార నరసింహ'ను వాస్తవంలోకి తీసుకొచ్చిన హోంబలే ఫిల్మ్స్‌కు శుభాకాంక్షలు. సినిమా నాకెంతో నచ్చింది.

యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన యాక్షన్ సన్నివేశాలు, కథాగమనం అద్భుతంగా ఉన్నాయి. ఈ అపురూప విజయం సాధించిన దర్శకుడు అశ్విన్‌కుమార్, చిత్ర బృందానికి అభినందనలని పేర్కొన్నారు. ప్రభాస్ పోస్ట్‌కు హోంబలే చిత్రబృందం స్పందించింది. సినిమాపై ఆయన అభిప్రాయంపై కృతజ్ఞతలు తెలిపింది.





# సతీలీలావతిగా లావణ్య త్రిపాఠి

లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో రానున్న చిత్రం 'సతీ లీలావతి' తాతినేని సత్య ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తాజాగా దీని టీ–జర్‌ను టీ–మ్ విడుదల చేసింది. సోషల్ మీడియాలో వచ్చే కౌంటర్స్, సరదాగా సాగే పంచ్‌లతో ఈ వీడియో నవ్వులు పూయిస్తోంది. మిక్కీ జే మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# చందమామల కథ స్ఫూర్తితో
# విశ్వంభర





చిరంజీవి కథానాయకుడిగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'కి సంబంధించిన ఆసక్తికర విషయాల కోసం చిరు అభిమానులతో పాటు– సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా చిత్ర దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని సంగతులు పంచుకున్నారు. దీని టీజర్ విడుదలయ్యాక 'అవతార్'కు కాపీ అంటూ వచ్చిన ట్రోల్స్‌పై మాట్లాడారు. టీజర్ నాకు నచ్చింది కాబట్టి నేను రిలీజ్ చేశాను. అందులో కనిపించిన పాప కాస్ట్యూమ్‌ను చూసి అందరూ నేను అవతార్ సినిమా కాపీ చేసి దాన్ని రూపొందించానని అన్నారు. టీజర్‌లో కనిపించిన కొండలు,ఆ పాప చెవులు చూసి అలా భావించారు. కానీ, కొండలను 'అవతార్' కంటే ముందు ఎన్నో సినిమాల్లో చూపించారు. ఇక చెవులు కూడా పెద్దగా ఉండడం గతంలో చాలా సినిమాల్లోని పాత్రల్లో చూపారు. నేను చందమామ కథలు చూసి స్ఫూర్తి పొంది అలా కాస్ట్యూమ్ డిజైన్ చేయించాను.





# ఉస్తాద్ భగత్ సింగ్ క్లైమాక్స్ పార్ట్ పూర్తి

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని – క్లైమాక్స్ పూర్తయినట్లు– తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది. ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ– సీఎంగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనమని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.




# కింగ్డమ్ నుంచి రగిలే రగిలే
# లిరికల్ సాంగ్ విడుదల

తమిళంలో వాయిస్ ఓవర్ ఇచ్చిన సూర్య విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో రానున్న 'కింగ్డమ్' గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కింది. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా 'రగిలే రగిలే' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు 'మృత్యువు జడిసేలా.. శత్రువు బెదిరేలా..పద పద..' అనే పవర్‌ఫుల్ లిరిక్స్‌ను కృష్ణకాంత్ రాయగా.. సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. ఈసందర్భంగా చెన్నైలో ప్రీ రిలీజ్ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు– చేశారు. అందులో విజయ్ మాట్లాడుతూ హీరో సూర్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీ–జర్‌కు వాయిస్ ఓవర్ ఇస్తారా అని అడగ్గానే అంగీకరించారని తెలిపారు. కింగ్డమ్' కథ అనుకోగానే దీన్ని తమిళంలో కూడా కచ్చితంగా విడుదల చేయాలని భావించాం. ఈ సినిమా విడుదలకు ముందు ముఖ్యంగా ఇద్దరికి కృతజ్ఞతలు చెప్పాలి. వారిలో ఒకరు హీరో సూర్య. నాకు మొహమాటం ఎక్కువ. ఎవరిని సాయం అడగలేను. 'కింగ్డమ్' తమిళ టీజర్‌కు సూర్య వాయిస్ ఇస్తే బాగుంటుందని దర్శకుడు తెలిపారు. నేను ఈ మాట అడగ్గానే సూర్య ఓకే చెప్పారు. ఆయన పవర్‌ఫుల్ వాయిస్ టీజర్‌ను మరింత పవర్‌ఫుల్‌గా చేసింది. థాంక్యూ సూర్య అన్న అని అన్నారు. ఇక రెండో వ్యక్తి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్.. అతడు ఈ సినిమాకు ప్రాణం పెట్టాడు. ఇప్పటికీ దీని పనుల్లోనే బిజీగా ఉన్నాడు. అతడిని కిడ్నాప్ చేసి నాతోపాటే ఉంచుకోవాలని ఉంది. ఈ సినిమా విషయంలో నేను చెప్పిన అప్‌డేట్స్ కంటే అనిరుధ్ చెప్పినవే వైరల్ అయ్యాయి. ఇటీ–వల జరిగిన ఈవెంట్‌లో కూడా ఈ చిత్రం మా అందరికీ మైల్‌స్టోన్ అవుతుందని అనిరుధ్ చెప్పాడు. ఆ మాటనే ఎంతోమంది షేర్ చేశారు. మరో రెండు రోజుల్లో 'కింగ్డమ్' మీ ముందుకురానుంది. మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను అని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,